RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 251 మంగళవారం, జనవరి 27 2026, పేజీలు - 8 వెల : 3/-




# రిపబ్లిక్ డే:

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

**కర్తవ్య పథక్:** దేశ రక్షణ సామర్థ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని చాటుతూ 77వ గణతంత్ర వేడుకలు దేశ రాజధాని దిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. తొలుత రాష్ట్రపతి భవన్ నుంచి విదేశీ అతిథులతో కలిసి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంప్రదాయ గుర్రపు బగ్గీలో అశ్విక దళంతో కలిసి కర్తవ్యపథ్?కు బయలు దేరారు. కర్తవ్య పథక్‌కు చేరుకున్న రాష్ట్రపతికి, విదేశీ అతిథులు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్‌కు ఉపరాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రు లు స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. వెంటనే సైనికులు గౌరవ సూచకంగా శతఘ్నులు పేల్చారు. శుభాంశుశుక్లాకు అశోకచక్ర పురస్కారం ప్రదానం చేసిన రాష్ట్రపతి అనంతరం రోదసీ యాత్ర చేసిన గ్రూప్ కెప్టెన్? శుభాంసు శుక్లాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అశోక్ చక్రను ప్రదానం చేశారు. తర్వాత జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మొదట కళాకాం ులు తమ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల కళాకారులు



తమ వాద్య పరికరాలతో వన్ ఇండియా స్ఫూర్తిని చాటారు. నాలుగు వీ×-17 హెలికాప్టర్లు సభికులపై పూల వర్షం కురిపించాయి. సైన్యంలో వివిధ విభాగాలకు నాయకత్వం వహిస్తున్నసైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి వందనం సమర్పించారు. అనంతరం యూరోపియన్ యూనియన్‌కు చెందిన సైనికులు కర్నల్ ఫ్రెడరిక్ సైమన్ నేతృత్వంలో వందనం సమర్పించారు. తర్వాత భారత సైనిక సామర్థ్యాన్ని చాటుతూ జరిగిన పరేడ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఆశ్విక దళం తర్వాత వివిధ ఆయుధాలను ప్రదర్శించారు. ఇదే సమయంలో మూడు ధ్రువ్ హెలికాప్టర్లు ఆపరేషన్ సిందూర్ జెండాను ప్రదర్శించాయి. ఒక పక్క టీ-90 అర్జున యుద్ధ ట్యాంకులు, టీ-90 భీష్మ యుద్ధ ట్యాంకులు పరేడ్?లో ప్రదర్శనకు రాగా అదే సమయంలో గగన తలంలో అపాచీ హెలికాప్టర్లు దూసుకెళ్లాయి. బీఎంపీ-3 ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనం, నాగ్ మిసైల్ వ్యవస్థను ప్రదర్శించారు. అన్ని రకాల ఉపరితలాలపైనా ప్రయాణించే వాహనాలు, మనుషులు లేకుండానే నియంత్రించే యుద్ధ ప్రదర్శించారు. పైలెట్లు అవసరం లేకుండానే లక్ష్యాలను కచ్చిత ంగా మానవ రహిత విమానాలైన దివ్యాస్త్ర, శక్తిబాన్‌లు ఆకట్టు కున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన ధనుష్, అమోఘ్ గన్ వ్యవస్థలు పరేడ్‌లో పాల్గొన్నాయి.

# ధరణి అవకతవకలపై

## రాష్ట్రవ్యాప్తంగా ఫోరెన్సిక్ ఆడిట్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ధరణి వ్యవస్థలో జరిగిన అవకతవకలపై రాష్ట్రవ్యాప్తంగా మిగతా 31 జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కేరళ కేంద్రంగా పనిచేసే సంస్థతో ఇప్పటికే.. సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఫోరెన్సిక్ ఆడిట్ చేపట్టింది తెలంగాణ ప్రభుత్వం. అయితే ఆ ఆడిట్ పూర్తైందని.. ఆ నివేదికను ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి చెప్పారు. కాగా, పేదలకు చెందిన ఇంచు భూమి కూడా అక్రమార్కులకు దక్కకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఆదివారం (జనవరి 25) ఖమ్మం కలెక్టరేట్‌లో మంత్రి పొంగులేటి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన మంత్రి ఈ మేరకు వివరాలు వెల్లడించారు. రైతులకు భూధార్. మరోవైపు, ప్రతి రైతుకు భూధార్ ఇస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రైతులకు భద్రత కల్పించేందుకు.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన సుమారు 5,500 మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లు నిష్పక్షపాతంగా భూ సర్వేలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కాగా, భూ భారతి స్కీమ్ కింద, రోవర్ టెక్నాలజీని ఉపయోగించి భూమి కొలతలు, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. అందుకోసం సర్వేయర్లకు ఆధునికమైన రోవర్స్ సామగ్రి పంపిణీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. కాగా, నక్షా లేని 5 గ్రామాల్లో పైలట్ ఇప్పటికే సర్వే నిర్వహించామని, ఇందులో ఖమ్మం జిల్లాలోని ములుగుమాడు కూడా ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నక్షాలులేని 413 గ్రామాల్లో మొదటి విడత సర్వే చేస్తామన్నారు. ఈ భూ సర్వేను విడతలవారీగా పూర్తిచేస్తామని.. భూముల మ్యాప్‌తో పాటు భూధార్ నంబర్లను అందించడంలో లైసెన్స్ సర్వేయర్లు ఉపయోగపడతారని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ సమస్య లను పరిష్కరించే అధికారం కలెక్టర్?కు మాత్రమే పరిమితం చేయకుండా డీసెంట్రలైజ్ చేశామ న్నారు మంత్రి. ఇలా చేయడం వల్ల చాలా వరకు సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని మంత్రి చెప్పారు. అయితే భూభారతి రిజిస్ట్రేషన్లలో భారీ కుంభకోణం జరిగిందనే ఆరోపణలను మంత్రి ఖండించారు. రూ. 1000 - రూ. 15000 కోట్ల స్కామ్ ఆరోపణలు అసత్యం అని చెప్పారు. ధరణి అక్రమార్కుల పై కొరడా. ధరణి వ్యవస్థలో అవకతవకల కారణంగా రిజిస్ట్రేషన్ లో రూ. 3.90 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు గుర్తించామని మంత్రి పొంగులేటి చెప్పుకొ చ్చారు. అక్రమాలకు వారిపై కేసులు నమోదు చేసి.. సొమ్ము రికవరీకి చర్యలు చేపట్టామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే

# ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్ :** మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా తెలంగాణ ముందుకు సాగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. రైజింగ్ తెలంగాణ-2047 సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అమర జవాన్లకు గవర్నర్, సైనికాధికారులు నివాళులర్పించారు. ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. గణతంత్ర వేడుకల దృష్ట్యా పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం : గవర్నర్ గ్లోబల్ స్కిల్‌హబ్‌గా తెలంగాణ : ఈ సందర్భంగా ప్రసంగించిన గవర్నర్, ప్రజా ప్రభుత్వం ఇటీవలే తెలంగాణ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచేలా తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ఉందన్న ఆయన, రాష్ట్రాన్ని మూడు ఎకానమీ జోన్లుగా విభజించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గ్లోబల్ స్కిల్ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. యువతలో నైపుణ్యాలను పెంచేందుకు తెలంగాణ సర్కారు కృషి చేస్తుందన్నారు. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చామని, ప్రజా ప్రభుత్వం ఇప్పటి వరకు 62 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని వివరించారు. భూ వివాదాలు పరిష్కరించే విధంగా భూభారతి చట్టం తెచ్చినట్లుగా గవర్నర్ వివరించారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ధాన్యానికి బోనస్?గా రైతులకు రూ. 1,780 కోట్లు ప్రభుత్వం చెల్లించిందన్నారు. సన్నవడ్లపై క్వింటాల్?కు రూ. 500 చొప్పున బోనస్‌ను చెల్లిస్తున్నామన్నారు. 26 లక్షల మంది రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. గతేడాది నిర్వహించిన బతుక మ్మ వేడుకలకు గిన్నిస్ బుక్‌లో చోటు దక్కిందని పేర్కొన్నారు. రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న గవర్నర్, మేడారం అభివృద్ధి కోసం రూ. 251 కోట్లు కేటాయించామన్నారు.

## మహిళా అధికారులపై చిన్నచూపు ఎందుకు



**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆదివారం జరిగిన మీడియా సమావేశం లో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థా యిలో విమర్శలు గుప్పించారు. సింగ రేణి టెండర్ల వ్యవహారంలో రెండు పార్టీలు పరోక్షంగా ఒక్కటయ్యాయని, రాష్ట్రంలో ఒక కొత్త తరహా రాజకీయ ట్రెండ్ నడుస్తోందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నైనీ బొగ్గు బ్లాకు టెండర్లలో భారీ అవకతవకలు జరుగు తున్నాయని ఆమె మండిపడ్డారు. ఈ టెండర్ల వెనుక ఒక పెద్ద కుట్ర దాగి ఉందని, “మెగా కృష్ణారెడ్డి” అనే కాంట్రాక్టర్?కు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ ప్రయత్నాలు జరుగుతు న్నాయని కవిత ఆరోపించారు. అందరి దృష్టిని సృజన్ రెడ్డి వైపు మళ్లించి, అసలైన(మెగా కృష్ణారెడ్డిని) కాపాడటానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె విమర్శించారు.

## వారందరూ దేశానికి గట్టి

# పునాదులు వేశారు



**హైదరాబాద్, జనవరి 26:** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని పెద్దలు 2014 నుంచి అధికారంలోకి వచ్చారని, వారు రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. టీపీసీసీ అధ్యక్షుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ పేరును తొలగించాలని మన్రేగా పథకాన్ని రద్దు చేస్తున్నారని.. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చిత్రాలు కనిపిస్తాయని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 2014 వరకు యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను తొలగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతున్నారని, లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నారని, కులాలు- మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మహేష్ గౌడ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని... సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కుల సర్వేతో యావత్ రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని తెలిపారు. బీసీలకు 40 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కులగణన బిల్లులను బీజేపీ అడ్డుకుంటోందని, బీజేపీ కుట్రలను ప్రజలు అర్థం చేసుకోవాలని టీపీసీసీ చీఫ్ కోరారు. మహాత్ముడి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటం విజయవంతమైందని, ప్రపంచం ౧ రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాశారన్నారు. మహాత్మా గాంధీ కలలు నెరవేర్చే దూరదృష్టి ఉన్న వ్యక్తి నెహ్రూ అని ప్రశంసించారు. ఐరన్ లేడీ ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ దేశానికి గట్టి పునాదులు వేశారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ అజారుద్దీన్, షబ్బీర్ అలీ సహా వీహెచ్, దానం నాగేందర్, సంపత్, కోదండరాం, బెల్లయ్య నాయక్, చిన్నారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని

# బొంద పెట్టాలి



**హైదరాబాద్, జనవరి 26:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ భవన్?లో కేటీఆర్ సమక్షంలో చేవెళ్ల నియోజకవర్గంలోని పలువురు బీజేపీ నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నారు. రెండోసారి మోసపోతే.. మనం తప్పు చేసిన వాళ్లమవుతామని చెప్పారు. ఈసారి కేసీఆర్ సీఎం అయితే తెలంగాణలో మిగిలిన సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్లలో కాలె యాదయ్యను తన మనిషి అనుకుని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ గెలిపించిన కొన్ని రోజులకే.. ఆయన కాంగ్రెస్ గూటికి వెళ్లాడంటూ మండిపడ్డారు. యాదయ్య పార్టీ మారినట్లు ఆధారాలున్నాయని.. ఆయనపై వేటు వేయాలని స్పీకర్?ను కోరామన్నారు. కానీ యాదయ్య.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని స్పీకర్ అంటున్నారని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, యాదయ్యలు చిన్ననాటి నుంచీ దోస్తులని.. వీరిద్దరూ ఒకే బండిపై తిరిగేవారని కేటీఆర్ చెప్పుకొచ్చారుమహాభారతంలో ధృతరాష్ట్రుడికి ఏమీ కనిపించనట్లు.. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సభాపతి అలానే వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. చేవెళ్లలో ఐదేళ్ల అబ్బాయిని అడిగినా.. కాలె యాదయ్య పార్టీ మారాడనే చెబుతారన్నారు. కానీ స్పీకర్ మాత్రం ఆయన బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని చెబుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు.. తాము పార్టీ మారామని చెప్పే దమ్ములేదని కేటీఆర్ అన్నారు. నాట్లు వేసే సమయంలో టింగ్ టింగ్?మంటూ రైతుల అకౌంట్?లలో రైతుబంధు పడేదంటూ ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై నిలదీస్తుంటే.. తమపై కేసులు పెట్టి బూతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. బూతులు తమకూ వచ్చన్న ఆయన.. మాట్లాడేందుకు సంస్కారం అడ్డొస్తోందన్నారు. ప్రజల దయతో తామంతా మంత్రులమయ్యామని కేటీఆర్ చెప్పారు.

## జూబ్లీహిల్స్ అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం



**హైదరాబాద్, జనవరి 26 :** నగరంలోని జూబ్లీహిల్స్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నియోజకవర్గం నుంచి చదువుకున్న యువకుడిని నిలబెట్టి ప్రజలే గెలిపించారని పేర్కొన్నారు. రాజకీయాలు వ్యవస్థలో చాలా ముఖ్యమైనవని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్ల పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జూబ్లీహిల్స్‌లో పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్?కు ప్రజలకు సేవ చేయాలనే తపన ఉందని, అలాంటి నాయకుడితో కలిసి అభివృద్ధి పనులు చేయించుకోవాలని ప్రజలకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. భవిష్యత్తులో నవీన్ యాదవ్ పెద్ద స్థాయి నాయకుడిగా ఎదుగుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ అంటే చాలా అభివృద్ధి చెందిన ప్రాంతమని అనుకున్నప్పటికీ, ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని, పరిశ్రమలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని వెల్లడించారు. అలాగే కమలాపురి కాలనీలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి.

## తిరుపతి, శుభాన్షు శుక్లాకు అశోక చక్ర ప్రదానం చేసిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 26:** అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోని అడుగుపెట్టిన తొలి భారతీయుడు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ అత్యున్నత శౌర్య పురస్కారం అశోక చక్రతో గౌరవించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో కెప్టెన్ శుభాన్షు శుక్లాకు ఆమె ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారుఅంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు యాక్సి యమ్-4 మిషన్ చేపట్టిన సమయంలో గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అసాధారణ ధైర్యంతో పాటు ఆయన సంకల్పానికి గౌరవంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. 2025 జూన్?లో 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి శుభాన్షు శుక్లా అడుగుపెట్టారు. దాదాపు 18 రోజుల పాటు ఆయన అక్కడే ఉండి అంతరిక్ష పరిశోధనలకు అవసరమైన కీలక ప్రయోగాలు చేశారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పని చేస్తుందనే అంశాలపై ఆయన వీడియో చిత్రీకరించారు. అలాగే అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై సైతం ఆయన అధ్యయనం చేశారు.



# కొత్తపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,గ్రామపంచాయతి మరియు అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ లక్ష్మి, సర్పంచ్ సూరారం మంజుల సత్తయ్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన నాయకుడు నీరుడి క్రిష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు, స్కూల్ విద్యార్థులకు వద్ద ఆచారి ప్లేట్లు పంపిణీ చేశారు అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు,ప్రసంగాలు, అలరించారు. చిన్నారులు దేశ నాయకుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను,దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. చివరగా విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ మహేశ్వరి ఉమ్మారెడ్డి,వార్డ్ సభ్యులు,నీరుడి సుమలత నర్సింలు,ఆగం మల్లేష్,మహేష్, గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ అంజనేయులు రామప్ప,విజయ్ కుమార్,భాస్కర్,మల్లేష్ గౌడ్, దుర్గేష్,తిరుపతి,రమేష్,కిషన్,రాములు,లక్ష్మీనారాయణ,భూపాల్, అంజనేయులు,యువకులు,విద్యార్థి విద్యార్థులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ -- మాట కాదు, చేతల్లో నిరూపించినా నేతలు

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం ఎస్.వి.నగర్‌కు చెందినదారురి హరికృష్ణమాచార్యులు పంతులు కుటుంబాన్నిపరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 10,500 నగదు ,50 కేజీల బియ్యం, పప్పు, నూనెఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సేవా కార్యక్రమంలోమల్రెడ్డి సతీష్ రెడ్డి మరియు మానవసేవే మాధవసేవ టీం సభ్యులుప్రవీణ్, లక్ష్మారెడ్డి, చోటు ప్రదీప్, సత్తయ్య, శ్రీరాములు, సుబ్బయ్య, శ్యామ్, ఉపేందర్ గౌడ్, రాజు, వెంకట్రావు రావు, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే అభయాంజనేయ స్వామి గుడి సభ్యులు కృష్ణ ప్రసాద్ నాయుడు బిక్షపతి గాల్లో కార్యక్రమము మద్దతు తెలిపారు.





## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాస్తవ తెలంగాణ మేడ్చల్.**77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధి కిష్టాపూర్ పూడూర్ డివిజన్ లోని కిష్టాపూర్ లో మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యంగం అని, మన దేశానికి గణతంత్ర దేశంగా ప్రకటించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుంచుకొని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గు వెంకటేష్, తబలిపురం నరేష్, కుమార్, పి అర్జున్, టి రవి, సిహెచ్ బిక్షపతి, పి వెంకీ, పి కృష్ణ, తుడుం ఇవంత్ తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరణ



**వాస్తవ తెలంగాణ మేడ్చల్.**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జీహెచ్ఎంసీ పరిధి కిష్టాపూర్ పూడూర్ డివిజన్ లోని కటటఎల్ఆర్ వెంచర్ లోని మహేశ్వరి అపార్ట్ మెంట్ లో కాలనీ వాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహేశ్వరి అపార్ట్ మెంట్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యంగం అని, మన దేశానికి గణతంత్ర దేశంగా ప్రకటించిన రోజు ఈ రోజు అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గుర్తుంచుకొని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ లు రవిందర్ రెడ్డి, రవిందర్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ జగదీష్, మాజీ వైస్ ప్రెసిడెంట్ రమేష్, మేడ్చల్ జిల్లా బీ ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్, క్రిష్ణ మూర్తి పంతులు, సోమశేఖర రావు, నరేందర్ రెడ్డి, సాకెత్ మిశ్రా, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్‌చెరు నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి వివిధ ప్రాంతాల్లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా తొలుత రామచంద్రపురం జిహెచ్ఎంసీ కార్యాలయంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారతి నగర్ డివిజన్ పరిధిలో ని వాణి విద్యానికేతన్ పాఠశాల,సీనియర్ సిటిజన్స్ భవన్, పాత ఎంఐజీ శేరిలింగంపల్లి పరిధిలోని సొసైటీ కార్యాలయం వద్ద కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఎంఐజీ కాలనీ, విద్యుత్‌నగర్, మ్యాక్ సొసైటీ, వార్డు కార్యాలయం, ఎల్ఐజీ కాలనీల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి జెడ్పీహెచ్?ఎస్ రామచంద్రపురం, జైపాల్, జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెన్సింగ్ ఏరియా, ఎంఆర్ఓ కార్యాలయం, రామచంద్రపురం వెటర్నరీ కార్యాలయం, బాంబే కాలనీలోని ఎంపీపీఎస్ పాఠశాల, వి. గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, వివిధ సొసైటీల డైరెక్టర్లు, యువజన విభాగ నాయకులు, మహిళా బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ సిటిజన్లు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **పటాన్చెరులో ఘనంగా ముగిసిన 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్**
- **విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూపు జట్టు**






**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** బాల్యం నుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవడం మూలంగా మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం లభిస్తుందని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులగా నిర్వహిస్తున్న 36వ మైత్రి ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి క్రీడా మైదానం రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా నిలిచిందని తెలిపారు. ఎంతో మంది క్రీడాకారులు ఇదే మైదానంలో శిక్షణ పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. పటాన్చెరులో క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. క్రీడలపై ఆసక్తి ప్రతిభ కలిగిన పేద క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించడంతోపాటు వారి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా మినీ స్టేడియాలు నిర్మిస్తూ ప్రతి ఒక్కరిలో క్రీడలపై ఆసక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంగా మైత్రి స్టేడియం వేదికగా రాష్ట్ర జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. అతి త్వరలో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలు సైతం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. అనంతరం విజేతగా నిలిచిన ఎస్సార్ గ్రూప్, రన్నర్ గా నిలిచిన వన్ ఛాంపియన్ జట్లకు లక్ష రూపాయల నగదు బహుమతుల తో పాటు ట్రోఫీలను అందజేశారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బంధ సుమన్ గారు హాజరయ్యారు. ఆయన సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లూర్దు రత్న జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు, నాటకాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. చిన్నారులు దేశ నాయకుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం డాక్టర్ బంధ సుమన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- **జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు యం . పద్మ దేవేందర్ రెడ్డి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు )**మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్,మెదక్ పట్టణ నాయకులతో కలిసి గాంధీ, బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లా ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను,ప్రాణత్యాగాలను కొనియాడారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి.జగపతి కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,కో కన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగారెడ్డి జుబేర్ అహ్మద్,మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్,వ ంజరి.జయరాజ్ భీమరి.కిషోర్,సోహెల్, చంద్రకళ, జ్యోతి,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్
- వివిధ ప్రభుత్వ పథకాల. శకటాలు ప్రదర్శన
- వివిధ పాఠశాల విద్యార్థినీ
- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) జనవరి 26 :** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 77 రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి కలెక్టరేట్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు.

మెదక్ నియోజక వర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో, జిల్లా పాలనాధికారి కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశముగా ఏర్పడి నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా విచ్చేసిన స్వాతంత్ర సమరయోధులకు, ప్రజాప్రతినిధులకు, జిల్లా పౌరులకు, అధికారులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు నా నమస్కారాలు మరియు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. తెలిపారు.ఎందరో మహనీయుల త్యాగఫలంగా సిద్ధించిన స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలని డాఎం బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆధ్వర్యంలో ప్రపంచంలోనే పెద్దదైన, గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రచించి 26-01-1950 రోజున మనకు అందించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలైన ఆ మహనీయులను గుర్తుచేసుకొనుట మన భాద్యత. అని గుర్తు చేశారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో ఎందరో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైనారు, వారి త్యాగాలను ఈ రాష్ట్రము ఎప్పటికి మరువదు. సాధించిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని గౌరవ ప్రజా ప్రతినిధుల, అధికారుల, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాల అమలులో మెదక్ జిల్లా ఎప్పుడు ముందడుగులోనే ఉంటుందని తెలియజేయడానికి చాలా సంతోషిస్తున్నాను.అని అన్నారు .ఈ సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలలో జిల్లా ప్రగతిని, సంక్షేమ పథకాలను మీతో పంచుకోవడానికి సంతోషిస్తున్నాను.అని తెలిపారు.మహాలక్ష్మి ().మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 62 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 126 కోట్ల 57 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.అని అన్నారు.గృహజ్యోతి.గృహజ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 28 వేల 811 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 84 కోట్ల 58 లక్షల సబ్సిడి అందచేసింది. అన్నారు.రైతు భరోసా..రైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, వానాకాలం 2025-26 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 మంది రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు జమ కావడం జరిగింది. ఈ పథకం ద్వారా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు సంవత్సరానికి ప్రతి ఎకరాకు 12000/- రూపాయల చొప్పున, అంటే ప్రతి సీజన్ కు 6000/- రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అని తెలిపారు.

రైతు రుణమాఫీ...దేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. 2 లక్షల రూపాయలు వరకు ఏకకాలంలో ఋణ మాఫీ చేయడంతో రాష్ట్రం లోని రైతాంగం నేడు పండగ జరుపుకుంటుంది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది అని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ..రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 31 వేల 041 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 85 కోట్ల 18 లక్షల 47 వేల రూపాయల ప్రభుత్వ ఖర్చుతో నెట్వర్క్ ఆస్పత్రులలో శస్త్ర చికిత్సలు చేయించబడినవి.అని వివరించారు.500 రూపాయలకే వంట గ్యాస్...ఈ పథకం లో భాగంగా ఇప్పటి వరకు 1,26,961 మంది లబ్దిదారులకు 4,68,195 గ్యాస్ సిలిండర్లు రూ.500/- లకే సప్లై చేయడం జరిగింది మరియు దీనికి గాను ఇప్పటి వరకు 13.18 కోట్ల రూపాయలు సబ్సిసిడి క్రింద ప్రభుత్వం ఖర్చుచేసినది. తెలిపారు.ధాన్యం కొనుగోలు మరియు సన్నాలకు రూ.500 బోనస్...

2 2025-26 ? 1,04,371 ? ? 3,77,914.880 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 902.84 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయటం జరిగింది. సన్న ధాన్యం 1,43,212.240 మెట్రిక్ టన్నులు 37,416 మంది రైతుల నుండి సేకరించటం జరిగింది. మరియు క్వింటాలుకు రూ. 500/-ప్రకారం బోనస్ కింద 32,193 రైతుల ఖాతాలలో 61.53 కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాలలో జమచేయటం జరిగింది. అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకంఈ పథకము కింద ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల సబ్సిడి పై రూ.460.45 కోట్లతో మొదటి విడతలో (9209) ఇండ్లు మంజూరి చేయడం అయినది, ఇప్పటికే (6377) ఇండ్ల నిర్మాణ పనులు మొదలయ్యాయి, అందులో భాగంగా నిర్మాణ ప్రగతిని బట్టి (4796) మంది లబ్ది దారులకు వారి ఖాతాలలో రూ.101.29 కోట్లు జమ చేయడం జరిగినది. చెప్పారు.ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ.ఈ ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగుకు ఇప్పటి వరకు 371 మంది రైతులచే 1629 ఎకరాల విస్తీర్ణములో 457 లక్షల రూపాయల సబ్సిడీతో ఆయిల్ పామ్ తోటల సాగు చేపట్టడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 476 మంది రైతులకు 1156 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 381.64 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.వివరించారు.విద్యమెదక్ జిల్లా లోని రామాయంపేట్ మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సిషియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు 200 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని తెలుపుటకు సంతోషిస్తున్నాను.

అని వెల్లడించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థజిల్లాలో చేయూత పించండ్ల పథకం ద్వారా 1 లక్ష 09 వేల 572 ? లబ్దిదారులకు 24 కోట్ల 52 లక్షల రూపాయలు పించనులు పంపిణి చేయడం జరిగింది.అని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజి ద్వారా 5 వేల 683 సంఘాలకు రూ. 564 కోట్ల 40 లక్షల ఋణాలు అందించడం జరిగింది. 2025-26 సంవత్సరములో 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి వడ్డీ లేని ఋణాలు (ూా=) క్రింద 10,574 సంఘాలకు గాను రూ.21.68 కోట్ల వడ్డీ డబ్బులు మంజూరు చేయడం జరిగినది.అని తెలిపారు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మెదక్ జిల్లలో 1 లక్ష 94 వేల 322 మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది.అని తెలిపారుమెప్మాఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 450 స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 57 కోట్ల 73 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది. 2023-24 మరియు 2024-25 సంవత్సరమునకు వడ్డీలేని రుణాల పంపకం ద్వారా 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మంజూరి చేయడంజరిగింది.స్త్రీ నిధి పథకం ద్వారా ఇప్పటి వరకు 473 స్వయం సహాయక సంఘ సభ్యులకు 13 కోట్ల 48 లక్షల రూపాయలు ఋణాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" లో భాగంగా 2025-26 సంవత్సరములో నుండి ఇప్పటి వరకు 152 వ్యక్తిగత యూనిట్ల లక్ష్యం కు 5కోట్ల 38 లక్షల 70 వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లాలో 03 క్యాంటీన్ లు మహిళా సంఘాల ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామాయంపేట్, నర్సాపూర్ మరియు తూప్రాన్ మునిసిపాలిటీలలో 18,480 ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణి చేయడం అలాగే అటవీ శాఖజిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల 10 వేల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటివరకు 38 లక్షల 33 వేల మొక్కలు నాటడం జరిగింది.మత్స్య శాఖ2025-26 సంవత్సరానికి గాను 100% రాయితీ ఉచిత చేప పిల్లల పంపకం లో బాగముగా (913) చెరువులలో 345.54 లక్షల చేప పిల్లలు రూ.358.168 లక్షల ఖర్చుతో విడుదల చేయడం జరిగినది. దీని వలన 15761 మంది మత్స్య కారులు ప్రత్యక్షముగా జీవనోపాదిని పొందుచున్నారు.సాగు నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖమధ్య తరహా ప్రాజెక్ట్ :-ఘనపూర్ ఆనకట్ట మధ్య తరహా ప్రాజెక్ట్, కొల్చారం మం. చిన్న ఘనాపూర్ దాని ఆనకట్ట ఎత్తు పెంచుటకై మరియు పునరుద్ధరణకై ప్రభుత్వము రూ.4364.00 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు 57.28% పూర్తి అయినవి. ఎత్తు పెంచుట పనులు పురోగతిలో ఉన్నది. వీటీ ద్వార 21625 ఎకరాల నుండి 26625 ఎకరాల వరకు సాగులోకి వస్తాయి.వనదుర్గా ప్రాజెక్ట్ (ఘన్పూర్ ఆనికట్) కెనాల్ సిస్టమ్, చిన్నఘన్పూర్ (గ్రామం), కుల్చారం (మం) మెదక్ (జిల్లా)లో కాలువ బ్యాలెన్స్నుల ఆధునికీకరణకై ప్రభుత్వము రూ.5032.50 లక్షలు మంజూరు చేసినది మరియు వాటి పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. 56 % శాతం పనులు పూర్తియైనవి.విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటీలు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మ కమైన అభివృద్ధి సాదించడం జరగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.శాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలిస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అనిముగించారు.

# బొమ్మరెడ్డిగూడెంలో కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ జైపాల్ నాయక్

**చౌటకుర్ //వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 26**





చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం లో సోమవారం నాడు నూతనంగా కూరగాయల మార్కెట్ ను గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సర్పంచ్ జైపాల్ నాయక్, ఉప సర్పంచ్ రజని గోపాల్ లు ప్రారంభం చేశారు ఈ సందర్బంగా జైపాల్ నాయక్ మాట్లాడుతు గ్రామ ప్రజలు మార్కెట్ కు ఇతర గ్రామాలకు వెళ్లకుండా రవాణా భారం లేకుండా గ్రామంలోనే కూరగాయలు మార్కెట్ చేసుకునే విధంగా గ్రామ ప్రజల కోసం మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు చుట్టుపక్కల గ్రామాల గిరిజన తండాల వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్, రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ సుదర్శన్,విశ్రాంత అధికారులు ఖోల విట్టల్,గోపాల్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్ నీలాబాయి రాజు, అశ్విత, మేనక,స్రవంతి,గణపతి శారదా, సర్వన్ నాయక్, మూడ్ రమేష్, ముని లాల్, సురేష్, అకేష్, సంతోష్, ప్రేమ్ లాల్, రేణుక, రుక్మిణి సేవంత లు పాల్గొన్నారుదు

# ఇసోజీపేట లో ఘనంగ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్ ప్రతినిధి(** రవికుమార్ ) ఇసోజిపేట గ్రామపంచాయతీ కార్యాలయలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్.ఉప సర్పంచ్ . వార్డు మెంబర్ల తో కలిసి గాంధీ.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రామక్రిష్ణ మాట్లాడుతూ.. ఇసోజీపేట ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను,ప్రాణత్యాగాలను కొనియాడారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్.విజేందర్ రెడ్డిగారు ఉప సర్పంచ్. రవికుమార్. గారు మాజీ యం.పి. టి.సి. రవికుమార్ గారు .వార్డు సభ్యులు బి.నరేంద్రగారు . సిహెచ్ పద్మ గారు.గొల్ల పద్మ గారు. జోగోళ్ళ పద్మ గారు.తలారి మీనా గారు. నిరుడీ జనార్దన్ గారు.బి.ఆర్.యస్. పార్టీ గ్రామ అధ్యక్షుడు బి నారాయణ రెడ్డి గారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సుఖేందర్ రెడ్డి గారు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# గీతా స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**



తూప్రాన్ గీతా స్కూల్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను పాఠశాల కరస్పాండెంట్ పిన్నక రామాం జనేయులు తెలియజేస్తూ...రాజ్యాంగం అవతరించిన ఈ సందర్భం చారిత్రకం...ప్రతి పౌరుడు దేశం పట్ల బాధ్యతతో నడుచుకోవాల న్నారు.విద్యార్థులు చదువుకుని దేశ నిర్మాణానికి అంకితం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ పి .ఉష,డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె.నారాయణ గుప్త, భరత్, మౌనిక, ప్రిన్సిపాల్ రజనీష్ గౌతమ్, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మోదీ ఆశయ సాధనలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి: బీజేపీ నాయకులు.**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. దమ్మాయిగూడ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మరో సీనియర్ బీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేయాలని కోరారు.ప్రజా మద్దతు బీజేపీకే: తోట నరేష్ పటేలకార్పొరేషన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ మాట్లాడుతూ.. "ఆత్మనిర్భర్ భారత్"లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విధివిధానాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ప్రధాని మోదీ కలలను సాకారం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోందని, తెలంగాణలోనూ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, కార్పొరేషన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు ప్రశాంతి, సాహితి, సువర్ణలతో పాటు సీనియర్ నాయకులు బాపి రెడ్డి, ఉపాధ్యక్షులు ధర్మేందర్, ముత్తయ్య, చక్రపాణి, సాయి కృష్ణ, బాలయ్య, శేఖర్, ఆనంద్, కృష్ణ కిషోర్, చారి, శ్రీనివాస్, నరసింహ, జయరాం, రామ్ రెడ్డి, బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బిక్షపతి గౌడ్, సురేష్, రామారావు, హితేంద్ర మరియు వివిధ కాలనీల ప్రజలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ పలు కాలనీ లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముప్పు శ్రీనివాస్ రెడ్డి.






**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ లో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి నాగారం డివిజన్లో పలు కాలనీలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పలు కాలనీల అధ్యక్షులు,కార్యదర్శులు, సీనియర్ సిటిజెన్స్, యువజన నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు అందజేత

**- మాజీ డిప్యూటీ స్పీకర్,**
**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి.**

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
మెదక్ పట్టణ ప్రజల సౌకర్యార్థం కోసం మాజీమంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి సహకారంతో ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఏం పద్మ దేవేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ లు 6 ఫ్రీజర్ లను అందజేశారు.ఇందులో ముస్లిం మైనార్టీలకు 2, క్రిస్టియన్ లకు 1, పట్టణంలోని ఇతర కులస్తులందరికీ 3 ఫ్రీజర్లను అంద చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో ఎమ్మెల్యే ఉన్నప్పుడు మెదక్ మున్సిపల్ కు ఒక వైకుంఠ రథం,రెండు ఫ్రీజర్లు అందజేశానని గుర్తు చేశారు. ఫ్రీజర్ లు చెడిపోవడంతో మరమ్మతుకు నోచుకోక మూలన పడ్డాయి అన్నారు. ఫలితంగా మెదక్ పట్టణంలో ఎవరైనా చనిపోతే ఫ్రీజర్ దొరకని పరిస్థితి నెలకొందనీ చెప్పారు.పట్టణంలో ఫ్రీజర్లు దొరికాక ప్రజల ఇబ్బందులను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే, తన్నీరు హరీష్ రావు గారి దృష్టికి తీసుక వెళ్లినట్లు చెప్పారు. వెంటనే



స్పందించిన ఆయన మెదక్ పట్టణానికి 6 ఫ్రీజర్లు మంజూరు చేశారాని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఎవరైనా సరే అవసరం ఉన్నవాళ్లు ఫ్రీజర్లు తీసుకువెళ్లి వినియోగించుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ పంపిణి ఎన్నికల ప్రయోజనం కోసం కాదు. ప్రజల ఇబ్బందులను గుర్తించి పంపిణి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మండలాల వారిగా కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు గారికి మాజీ ఎమ్మెల్సీ వారు హుస్సేన్ గారికి పద్మ దేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు వంజరి. జయరాజ్, సోహెల్,ఆర్కె శ్రీనివాస్,జ్యోతి కృష్ణ,నాయకులు సురేందర్ గౌడ్,జుబెర్ అహ్మద్, ఫాజిల్, షాకీర్,సాదిక్,సునీల్, సంతోష్,ఇమా దాద్, ఇస్మాయిల్, శ్రీనివాస్,ఓమర్ ఫరూక్,మధు, అమీర్,కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో బీర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు, కార్యకర్తలు

**ఎం పి ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు**

**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. మల్లాపూర్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినా సంక్షేమ పథకాలే ప్రజలను కాంగ్రెస్ పార్టీ లోకి చేరేలా ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. మల్లాపూర్లో రాబోవు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాన్ని అందిస్తామని పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు. పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి



అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీ లో చేరినవారు,మల్లాపూర్ డివిజన్ వారాల విజయ రెడ్డి బ్రహ్మపురి కాలనీ అధ్యక్షుడు బంగారోజు విశ్వరూప చారి, కొండల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గురువయ్య, ఖలీల్, సూది నరేందర్, ప్రదీప్,ప్రతాప్ రెడ్డి, చెన్నయ్య, నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, నూర్, అత్తర్, భాష, సలీం, సోహెల్, ఎండి మీరు , నదీమ్, అలీ, ఖాసీం, అజ్మత్, లల్లు, భాష, రమేష్, శ్రీనాథ్, విజయ్, పరమేష్, శ్రీకాంత్, ఇమ్రాన్, ఖదీర్, సోయల్, గణేష్, హరిలాల్, మల్లికార్జున్, కెవిన్, భాను, బన్నీ, శశి, జశ్వంత్, కిరణ్, నరేష్, దేవి ప్రసాద్, దినేష్ కుమార్, భాను చారి, వెంకట్, వీర, కార్తీక్, వినయ్, విష్ణు, అజాం, పద్మ, సుజాత, స్వరూప, రజిత, సుల్తానా, గౌసియా, హలీమా, ఉబీన, యాస్మిన్, ఉమ్మిర , మున్ని, అక్షయ, సోఫియా, సుల్తానా,మరియు ఉప్పల్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్, నెమలి అనిల్, ఎస్వి.కిట్టు, పీజి.సుదర్శన్,దంతూరి రాజు,ప్రభాకర్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,జానీ భాయ్,జమీలా బేగం,శైలజ గౌడ్,రాజేష్ జయంత్,సాయి, వినేష్ యాదవ్, మరియు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందజేసిన నక్క మల్లికార్జున్

**మేడ్చల్ వాస్తవ తెలంగాణ. పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పరిధి**



పూడూరు గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క మల్లికార్జున్ పరీక్షల సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్,కామ్ బాక్స్ లు, పెన్సిల్స్,పెన్నులు,స్లేట్లు పంపిణీ చేసినట్లుగా తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ పరీక్షల సామాగ్రిని ఉపయోగించుకొని ఉన్నతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జీ. సత్యనారాయణ రెడ్డి,కుమార్ యాదవ్,జీ.అనంత్ రెడ్డి,సాయి కుమార్,సోమేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 7 వ రోజు రిలే నిరహార దీక్షకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఆడెం సంతోష్ గార్ల సంఘీభావం



**వస్తావతెలంగాణాడైలీ న్యూస్.** కంటోన్మెంట్ బోర్డులో నడుస్తున్న నామినేటెడ్ వ్యవస్థను తక్షణమే రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గత 6 రోజులుగా కార్ఖానా లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద చేస్తున్న రిలే నిరహార దీక్షకు 7 వ రోజు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ ఆడెం సంతోష్ తమ అనుచరులతో కలిసి దీక్షా శిబిరానికి వచ్చి తమ సంఘీభావాన్ని తెలియజేసి, కంటోన్మెంట్ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి వెంటనే కేంద్ర ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు దీక్షకు సంఘీభావం తెలిపి కంటోన్మెంట్ ప్రజల పక్షాన నిలబడడానికి దీక్షా శిబిరానికి వచ్చిన నవీన్ యాదవ్,ఆడెం సంతోష్ నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలియజేశారు

# బీజేపీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత అందోల్ కృష్ణ

**గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి**
**- రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే..**
**- కృష్ణ చొరవతోనే సర్పంచులకు గౌరవ వేతనం**



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 26**
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సర్పంచుల సంఘం ఐక్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు అందోల్ కృష్ణ బీజేపీలో చేరారు. జహీరాబాద్ లోక్ సభ మాజీ సభ్యుడు బీబీ పాటిల్ అధ్వర్యంలో



బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో హైదరాబాదులోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి సోమవారం తన అనుచరులతో తరలివెళ్లి బీజేపీ కండువా కప్పుకున్నారు చౌటకూర్ మండలం చక్రియాల గ్రామానికి చెందిన అందోల్ కృష్ణ 2013లో ఆ గ్రామ సర్పంచుగా ఏకగ్రీవంగా ఎన్నికై సర్పంచుల సంఘం ఐక్య వేదికను స్థాపించారు. సర్పంచులకు నిధులు, విధులు, ఇతరాత్ర హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేశారు. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామాజిక కార్యకర్త అన్నా హాజరే స్ఫూర్తితో రాష్ట్ర, ఢిల్లీ స్థాయిలో ఉద్యమాలు చేపటి సర్పంచుల హక్కులను సాధించారు. గ్రామాల్లో సర్పంచులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా గౌరవ వేతనం చెల్లిం చాలంటూ బీఆర్ఎస్ తొలి ప్రభుత్వంలో అందోల్ కృష్ణ నాయకత్వంలో ఆందోళన చేపట్టారు. అప్పట్లో స్పందించిన సీఎం కేసీఆర్ సర్పంచులకు గౌరవ వేతనం రూ.7 వేలు చెల్లిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించి, అమలు చేశారు. ఆయన కృషి వల్లనే నేడు సర్పంచులకు గౌరవ వేతనం అమలవుతున్నది. దీంతో పాటు వ్యవసాయ పొలాల మీదుగా ప్రభుత్వం ఏర్పాటు చేయించిన హైటెన్షన్ విద్యుత్ లైన్లకు వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ రూపాల్లో చేపట్టిన ఉద్యమాలకు ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించేలా పోరాటాలు చేసి సక్సెస్ అయ్యారు. చౌటకూర్ మండలం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల నాయకుడిగా వ్యవహరిస్తూ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం రెం డేళ్లుగా పార్టీలో ప్రాధాన్యత లభించకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. చౌటకూర్ మండలంలో బీజేపీని బలోపేతం చేసేందుకు శాయశక్తుల పాటు పడుతానని ఆందోల్ కృష్ణ తెలిపారు. గ్రామ స్థాయిలో బీజేపీ కార్యకర్తలను కలుపుకుని సమన్వయంతో పనిచేస్తానన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ ఎంపీ బీబీ పాటిల్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహంకాళి నగర్ లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి జనవరి 26 (వాస్తవ తెలంగాణ)**



భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుడి రాజు ఆధ్వర్యంలో మహంకాళి నగర్?లో జాతీయ జెండా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం సాధించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహంకాళి నగర్ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, యువ నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఇల్లు కొంటున్నారా - కొత్తగా వచ్చిన ఈ సమస్య గురించి తెలుసుకోండి

**హైదరాబాద్:** నగర విస్తరణతో పాటు పాలనా సౌలభ్యం కోసం చేపట్టిన డివిజన్ల పునర్విభజన ప్రక్రియ ఇప్పుడు సామాన్య ప్రజలకు పెద్ద సమస్యగా మారుతోంది. ముఖ్యంగా ఇళ్లు, ఖాళీ స్థలాల కొనుగోలు, అమ్మకాలపై ఈ మార్పులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అధికారులు కొత్త హద్దులు నిర్ణయించినప్పటికీ, ఆస్తి సంబంధిత రికార్డులను కొత్త డివిజన్లకు పూర్తిగా బదిలీ చేయకపోవడం వల్ల సమస్య మరింత సంక్లిష్టంగా మారింది. పాత డివిజన్లు – కొత్త హద్దులు : పాత జీహెచ్?ఎంసీ పరిధిలో 150 డివిజన్లు మాత్రమే ఉండేవి. అయితే ఇటీవల శివారు ప్రాంతాల్లోని 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేసి నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఈ క్రమంలో సుమారు 250 డివిజన్లు పూర్తిగా కొత్త హద్దులతో ఏర్పడ్డాయి. ఈ మార్పుల కారణంగా అనేక బస్తీలు, కాలనీలు ఒక డివిజన్? నుంచి మరో డివిజన్?కు మారిపోయాయి. అంచనా ప్రకారం ఇలాంటి ప్రాంతాల్లోని ఇళ్లు, స్థలాలు 5 లక్షల వరకు ఉండొచ్చని చెబుతున్నారు. మ్యుటేషన్ ఆగిపోవడంతో లావాదేవీలకు బ్రేక్ : సాధారణంగా ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేసినప్పుడు, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే పాత యజమాని పేరు తొలగించి కొత్త యజమాని పేరుతో ఇంటి నంబరు మారుతుంది. అదే సమయంలో మ్యుటేషన్, ఆస్తి పన్ను మదింపు ప్రక్రియ కూడా పూర్తవుతుంది. కానీ డివిజన్ల పునర్విభజన కారణంగా ఈ వ్యవస్థ




స్తంభించింది. రిజిస్ట్రేషన్ జరిగినా మ్యుటేషన్ జరగడం లేదు. ఫలితంగా ఇళ్ల అమ్మకాలు నిలిచిపోవడంతో పాటు బ్యాంకు రుణాల మంజూరు కూడా ఆగిపోతోంది. ఇంటి నంబర్లు, పౌరసేవల్లో జాప్యం : మ్యుటేషన్? సమస్య కేవలం కొనుగోలు, అమ్మకాలకే పరిమితం కాలేదు. కొత్త ఇంటి నంబర్ల జారీ, ఆస్తి పన్ను అంచనా, నిర్మాణ అనుమతులు, పారిశుద్ధ్య సేవలు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ వంటి అనేక పౌరసేవల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒకప్పుడు ఒకే సర్కిల్ కార్యాలయంలో పూర్తయ్యే పనుల కోసం ఇప్పుడు ప్రజలు పాత డివిజన్, కొత్త డివిజన్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అడ్వాన్సు చెల్లించిన కొనుగోలుదారుల కష్టాలు : ఈ గందరగోళంలో అత్యంత నష్టపోయేది అడ్వాన్సు చెల్లించిన కొనుగోలుదారులే. ఇల్లు కొనుగోలులో భాగంగా బయానా లేదా అడ్వాన్సు ఇచ్చిన తర్వాత మ్యుటేషన్ సమస్య ఉందని తెలిసినా, లావాదేవీ పూర్తికాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో విక్రేతలు అడ్వాన్సు డబ్బు తిరిగివ్వకపోవడంతో వివాదాలు, ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇది పూర్తిగా జీహెచ్?ఎంసీ పరిపాలనా లోపం వల్లే జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎల్బీనగర్? ఘటన ఒక ఉదాహరణ : పాత ఎల్బీనగర్? జోన్ పరిధిలోని ఒక కాలనీలో ఇటీవల ఓ కుటుంబం ఇల్లు కొనుగోలు చేసింది. ప్రస్తుత యజమాని ఆ ఇంటిని ముందే రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ మ్యుటేషన్ చేయించుకోలేదు. సగం డబ్బు చెల్లించిన తర్వాత ఈ విషయం కొనుగోలుదారులకు తెలిసింది. దరఖాస్తు పెండింగ్?లో ఉండగా, పునర్విభజన కారణంగా ఆ ప్రాంతం బడంగ్?పేట్ డివిజన్?కు మారిందని చెప్పి అక్కడికి వెళ్లాలని అధికారులు సూచించారు. దీంతో కొనుగోలుదారులు తీవ్ర అయోమయంలో పడ్డారు.

# పరిశుభ్రత తో పాటు కార్మికుల ఆరోగ్యం ముఖ్యం. శానిటేషన్ కిట్లు పంపిణీ..జెండా ఆవిష్కరణ చేసినాసర్పంచ్ రమేష్ గౌడ్

**- గ్రామ పరిశుభ్రత ముఖ్యం.. కార్మికులకు సర్పంచ్ హితవు**






**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం రాయవరం నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ గ్రామ పంచాయతీ మరియు పాఠశాల లలో జెండా ఆవిష్కరణ చేశారు. సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ..యువకులు అంబేద్కర్ చూపినా బాటలో నడుస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉండాలి. పాఠశాల విద్యార్థులు చదువులో చక్కటి ప్రతిభను కనబరిచి సమాజం లో ఉన్నత స్థాయికి చేరుకోవాలి. అని తెలిపారు. రాయవరం గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ తన ఉదారతను చాటుకున్నారు. కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులకు శానిటేషన్ ( కిట్లు) షూస్, చేతి గ్లౌస్ లు, పంపిణీ చేయడం తో ఆయన చూపిన చొరవ ను అందరినీ ఆకట్టుకుంది.గత కొన్ని రోజులుగా సఫాయి కార్మికులు సరైన రక్షణ పరికరాలు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్, ఈ శుభదినాన వారికి అవసరమైన వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా కార్మికులకు:

1. రక్షణ కోసం మాస్కులు మరియు గ్లౌజులు
2. ప్రత్యేక యూనిఫాంలు
3. షూస్
4. నిముట్లు గంపలు మరియు పారలు

ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. “మన గ్రామాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సఫాయి కార్మికుల పాత్ర వెలకట్టలేనిది. వారి ఆరోగ్యం మరియు రక్షణ మన బాధ్యత. వారి కష్టాన్ని గుర్తించి, ఈ గణతంత్ర దినోత్సవం నాడు వారికి చిన్నపాటి కానుకగా ఈ పరికరాలను అందజేయడం సంతోషంగా ఉంది” అని పేర్కొన్నారు.

# ఇమంపూర్ లో ఘనంగ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
ఇమంపూర్ గ్రామపంచాయతీ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్యదర్శి లావణ్య, సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్,.ఉప సర్పంచ్ . వార్డు మెంబర్ల తో కలిసి గాంధీ.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఇమంపూర్ గ్రామ ప్రజలకు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.స్వతంత్ర ఉద్యమంలో మహనీయుల సేవలను,ప్రాణత్యాగాలను కొనియాడారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని వారి ఆదర్శాలకు పునరాంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల పోరాటం కోసం పాటుపడాలన్నారు.గ్రామంలో 24 గంటల నిరంతరం కరెంట్ కోసం సర్పంచ్ బక్క స్వరూప నవీన్ గౌడ్, వార్డు సభ్యులు కలిసి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అడిగిన వెంటనే అంగీకరించి 25 కేవీ ట్రాన్స్పర్ బుడ్డిని గ్రామంలో ఏర్పాటు చేపించారు, అందుకు ఆయనకు సర్పంచ్, గ్రామ పాలక వర్గం సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉప నాగేష్, గ్రామ అధ్యక్షులు శీల యాదగిరి, బక్క సత్యనారాయణ,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ ఎల్లం, కృష్ణ,మన్నే వెంకటయ్య, స్వామి,బక్క స్వామి గౌడ్,స్వామి, యాదగిరి,మన్నే ముత్యాలు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు

# మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)**
మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రఫీ అధ్యక్షుడు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండ చంద్రశేఖర్, కోశాధికారి కూచన శ్రీధర్ మరియు క్రికెట్ టోర్నమెంట్ 2026 ను మెదక్ పట్టణంలో ని సి యస్ ఐ కాంపౌండ్ లోని కేసీఆర్ గ్రౌండ్ లో ఆదివారం మరియు స్పోర్ట్స్ కమిటీ సభ్యులు దాసరి శ్రీధర్, బొద్దుల విగ్నేష్, వంశీకృష్ణ, ఎం లక్ష్మణ్, నరేందర్ గౌడ్, డి శ్రీకాంత్, అవారి సుమన్, జి రవి, బోయిన శ్రీకాంత్,సమక్షంలో సోమవారం మరియు ఆదివారం రెండు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా, హోరా హోరిగా జరిగింది.ఈ టోర్నమెంట్ కు జిల్లాలోని మెదక్ మండల్, చిన్న శంకరంపేట్, చేగుంట, తూప్రాన్,రామాయంపేట్,అల్లదుర్గ్, వెల్దుర్తి, వివిధ మండలాలు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ మెదక్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి లు టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. హోరాహోరీ గా జరిగిన టోర్నమెంట్లో ఫైనల్ కు అల్లాదుర్గం మరియు శంకరంపేట్ లు తలపడగా అల్లాదుర్గం టీం మొదటి విజేతగా నిలిచింది. రన్నర్ అప్ గా చిన్న శంకరంపేట్ లు నిలిచాయి. ఈటోర్నమెంట్ లో గెలుపొందిన టీం కు మొదటి బహుమతి గా 12వేల రూపాయలను, విన్నర్ కప్ ను రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటరెడ్డి ద్వారా అందించారు. రెండవ బహుమతి కి 6 వేల రూపాయలును రన్నర్ అప్ కప్ ను అందించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిలుగా రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి,ప్రధాన సలహాదారుడు శ్రీధర్ బాబు, జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్,మాజీ కౌన్సిలర్ గొదల సాయిలు, జీ ఆర్ మెమోరియల్ చైర్మన్ నరేష్ బాబు,సి యస్ ఐ కాంపౌండ్ కోశాధికారి సంపత్,మెదక్ మండల అధ్యక్షులు సురేందర్ కార్యదర్శి హరీష్ కోశాధికారి ఈగ శ్రీకాంత్,సీనియర్ ఫోటో గ్రాఫర్స్ మరియు వివిధ మండల ఫోటోగ్రాఫర్ లు పాల్గొన్నారు.

# కొనాయిపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**
మనోహరబాద్ మండలంలోని కొనాయిపల్లి (పిటి) గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి, సర్పంచ్ మన్నే కళ్యాణ్, తో కలిసి గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు,మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,యువకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను సర్పంచ్ మన్నే కళ్యాణ్, వార్డు సభ్యులతో కలిసి ప్రధానము చేశారు, అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి జనవరి 26 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి సర్కిల్ పరిధి లోభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని భారత జాతికి అంకితం చేసిన రోజు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ, రామాలయం, ఏవిబి పురం, ప్రగతి నగర్, ప్రకాష్ నగర్, దయార్గూడ, బాగ్అమీర్ తదితర ప్రాంతాల్లో భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు. తదితరులు పాల్గొన్నారు

# కొనాయిపల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** మనోహరబాద్ మండలంలోని కొనాయిపల్లి (పిటి) గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి, సర్పంచ్ మన్నే కళ్యాణ్, తో కలిసి గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవాత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు,మాజీ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,యువకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను సర్పంచ్ మన్నే కళ్యాణ్, వార్డు సభ్యులతో కలిసి ప్రధానము చేశారు, అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

# క్రీడలు శారీరక మానసిక వికాసానికి వికాసాన్ని పెంపొందిస్తాయి

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**




**కూకట్ పల్లి జనవరి 26 (వాస్తవ తెలంగాణ ) కూకట్ మున్సిపల్** బేగంపేట్ లోని శ్యామలాల్ బిల్డింగ్ తాతచారి కాలనీ మైదానంలో మ్యాదల శివయ్య గౌడ్ ఫౌండేషన్ సౌజన్యంతో మ్యాదల సృంజిత్ గౌడ్ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలో రాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరిగాయి ఈకార్యక్రమాలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూక పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నార అనంతరం విజేతలకు ట్రోఫీలు బహుమతులు అందజేసి అభినందించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నేటి యువత క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, తూము వేణు, శ్రీనివాస్ రెడ్డి, బేగంపేట్ రమేష్, విశాల్ సుధాం, రమాదేవి, అరుణ్ గౌడ్, నరేష్ ముదిరాజ్, పర్వేజ్, ఈశ్వర్ గౌడ్, రాధా,మోహిత్, చంద్రకళ, సురేష్, కరుణాకర్, లక్ష్మీ, సువర్ణ, స్వర్ణలత, అశోక్, నవీన్, పరమేశ్ , నవీన్ మోసిన్, సురేష్, ఆజాజ్ , ఫతేనగర్ కుక్కల రమేష్ రాజు ,వరహాలస్వామి, సూరజ్ తివారి, పుష్ప రెడ్డి గొట్టుముక్కల వెంకటేశ్వరరావు శ్రీకాంత్ పటేల్ అశోక్ అస్లాం రాము క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్ డబుల్ బెడ్రూమ్ సముదాయం వద్ద ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**-రాజ్యాంగ విలువల పరిరక్షణే లక్ష్యంగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ పండుగ నిర్వహణ**



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో కైసర్ నగర్ డబుల్ బెడ్?రూమ్ సముదాయం వద్ద సోమవారం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న సంక్షేమ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గుర్తించి ఆచరణలో పెట్టాలని సూచించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల్యాలే దేశ ప్రగతికి పునాదులని, సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. చిన్నారుల దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాల ఆలాపనతో సముదాయం మొత్తం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం స్వీట్ల పంపిణీ చేపట్టగా, ఈ వేడుకలు కాలనీవాసుల్లో దేశభక్తి భావాలను మరింత పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీనిధి గ్లోబల్ స్కూల్లో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**
భారతదేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మ నగర్ ఫేస్ 2 లోని శ్రీనిధి గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు కోమల ఆధ్వర్యంలో సోమవారం శ్రీనిధి గ్లోబల్ స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అతి ఘనంగా నిర్వహించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు వివిధ రంగు రంగుల వేషధారులతో నృత్యాలు, చేయడంతో అక్కడ పండగ వాతావరణం ఉందా ఏర్పడింది. అదేవిధంగా విద్యార్థులు పాటలు, ప్రసంగాలు వంటి ఆకట్టుకునే ప్రదర్శనలు కార్యక్రమాన్ని మరింత ఆనందాన్నిచ్చాయి. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు కోమలి మాట్లాడుతూ దేశం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు, అదేవిధంగా విద్యార్థిని ,విద్యార్థుల గురించి వివరిస్తూ విద్య అంటే కేవలం మార్కులు మాత్రమే కాదని క్రమశిక్షణ ,ఆత్మవిశ్వాసం నైతిక విలువలే నిజమైన విద్య అని పేర్కొన్నారు. శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యాసంస్థలు విద్యార్థుల చదువుతోపాటు వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## నర్సంపల్లిలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ మండలంలోని నర్సంపల్లి గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి, సర్పంచ్ ధరవత్ భాస్కర్, తో కలిసి గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి దేశభక్తి నినాదాలు చేశారు. వార్డు సభ్యులు, విద్యార్థులు గ్రామస్తులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, దేశానికి సేవ చేయాల్సిన బాధ్యతను విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. రాజ్యాంగం అందించిన హక్కులు స్వేచ్ఛ మానవత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్క పౌరుడు బాధ్యత అని అన్నారు. సమాజంలో ఐక్యత సోదర భావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అన్నారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని తెలిపారు. స్వతంత్రం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు,యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ కత్తుల సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ తదితరులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను సర్పంచ్ ధరవత్ భాస్కర్, వార్డు సభ్యులతో కలిసి ప్రధానము చేశారు, అనంతరం విద్యార్థులకు, గ్రామస్తులకు మిఠాయిలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ముగించారు.

## కొడుకు జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ






**చౌటకూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని చక్రియాల్ గ్రామంలో గత 2022 సంవత్సరంలో శ్రీనివాస్ విజయ ల కుమారుడు దురదృష్టవాతు మరణించడంతో ఈరోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆందోల్ దిలీప్ కుమార్ జ్ఞాపకార్థం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో పాఠశాల వద్ద విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు తండ్రి శ్రీనివాస్ తల్లి విజయ కుటుంబ సభ్యులు పంపిణీ చేశారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్య లు పంచాయతీ సెక్రటరీ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హాట్ బాక్స్ లు పంపిని చేసిన : 3 వ వార్డు సభ్యురాలు స్వాతి రాజు



**మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మనోహరబాద్ మండలం దండుపల్లి గ్రామశీలోని ప్రైమరీ స్కూల్లో చదువుతున్న 30 మంది విద్యార్థులకు 3 వ వార్డు సభ్యురాలు ఉసిరికాపల్లి స్వాతి రాజు గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో సొంత డబ్బులతో తన వంతు సహాయంగా విద్యార్థులకు హాట్ బాక్స్ మరియు వాటర్ బాటిల్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్, పాలకవర్గం సభ్యులు,నాయకులు పంజా బిక్షపతి, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కూకట్ పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కూకట్ పల్లి జనవరి 26 (వాస్తవ తెలంగాణ)**
కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి త్రివర్ణ పథకాన్ని కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ కొండ వెంకట సుబ్బారావు ఆవిష్కరించారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బాధ్యతలను రాజ్యాంగం అమలు చేసిన దినోత్సవం రోజున గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నార

## ఐదేళ్ల బాలిక బలి.. హైదరాబాదీల ప్రాణాలు తీస్తున్న చైనా మాంజా..



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో నిషేధిత చైనా మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి చెందింది కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్‌లో బైక్?పై వెళ్తున్న ఐదేళ్ల బాలిక మెడకు చైనా మాంజా చుట్టుకుంది. దీంతో ఆ బాలికకు తీవ్ర రక్తస్రావం అయింది. హాస్పిటల్?కు తీసుకెళ్లే లోపే ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది. బాలిక తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇప్పటికే హైదరాబాద్?లో చైనా మాంజా పలువురి ప్రాణాలు తీసింది. ఎంతో మంది గాయాలపాలయ్యారు.

## రంగాయిపల్లి లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు....





**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** 77వ ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మనోహరాబాద్ మండలం రంగాయిపల్లి గ్రామం లో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్ భాగ్యలక్ష్మియాదగిరి యాదవ్, పాలకవర్గం సభ్యులతో కలిసి జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు. గ్రామ పంచాయతి ఆవరణలో, అంగన్వాడీ కేంద్రం, ప్రధాన రహదారి పై, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని మహనీయుల సేవలను గుర్తుచేసుకున్నారు. ఆనాటి మేధావులను స్ఫూర్తి గా తీసుకుని ఆదర్శ పరిపాలన సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఉప సర్పంచ్ భాను యాదవ్, పాలకవర్గం సభ్యులు , గ్రామస్థులు నర్సింహస్వామి, అశోక్, పోచయ్య, నాగేష్, చందుగౌడ్, గణేష్ యాదవ్, స్వామి గౌడ్, శ్రీనివాస్,హై స్కూల్ ఉపాధ్యాయులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# 355 రోజుల పాటు దాచుకున్న కసినంతా కక్కేశాడు




దాదాపు 355 రోజుల తర్వాత టీమిండియా జెర్సీ ధరించిన బిష్ణోయ్, తనపై ఉన్న అంచనాలను ఏమాత్రం వమ్ము చేయలేదు. 4 ఓవర్ల కోటాలో కేవలం 18 పరుగులు మాత్రమే ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా కివీస్ జట్టులో డేంజర్ బ్యాటర్లుగా పేరున్న గ్లెన్ ఫిలిప్స్, మార్క్ చాప్‌మన్‌లను అవుట్ చేసి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. అతని కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ చూస్తుంటే, అతను ఎక్కడా ఫామ్ కోల్పోయినట్లు కనిపించలేదు.మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, రవి బిష్ణోయ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. “రవి బిష్ణోయ్?కు తన బలాలు ఏంటో బాగా తెలుసు. ఏ సమయంలో ఏ బంతి వేయాలి, బ్యాటర్ మైండ్ సెట్ ఎలా ఉంటుందో అతను ముందే పసిగడతాడు. జట్టు ఒత్తిడిలో ఉన్నప్పుడు తన అద్భుత ప్రదర్శనతో ఆ ఒత్తిడిని దూరం చేస్తాడు. అటువంటి ఆటగాడు మా జట్టులో ఉండటం మాకు దక్కిన గౌరవం” అని సూర్య పేర్కొన్నాడు. బిష్ణోయ్ వికెట్ల మధ్య స్పీడు, గూగ్లీలు వేయడంలో ఉన్న నైపుణ్యం టీమిండియా బౌలింగ్‌కు కొత్త శక్తిని ఇచ్చాయి.అయితే జట్టుకు దూరంగా ఉన్న ఆ 355 రోజులు బిష్ణోయ్ ఏం చేశాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. దీనిపై రవి మాట్లాడుతూ.. “జట్టుకు దూరమైనా క్రికెట్‌కు మాత్రం దూరం కాలేదు. నా సొంత ఊరు జోధ్‌పూర్‌లో నా కోచ్‌తో కలిసి ప్రతిరోజూ నెట్స్?లో తీవ్రంగా శ్రమించాను. నా బౌలింగ్‌లో ఉన్న లోపాలను సరిదిద్దుకున్నాను. విజయ్ హజారే ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ, రంజీ ట్రోఫీలో మ్యాచ్?లు ఆడటం వల్ల నాకు మ్యాచ్ ప్రాక్టీస్ లభించింది. దేశవాళీ క్రికెట్?లో రాణించడం వల్లే ఇవాళ అంతర్జాతీయ స్థాయిలో ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేయగలిగాను” అని తన కష్టాన్ని వివరించాడు.రవి బిష్ణోయ్ రీఎంట్రీ టీమిండియాకు రాబోయే టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఒక గొప్ప సంకేతం. కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్ వంటి క్వాలిటీ స్పిన్నర్లు అందుబాటులో ఉండటం భారత్‌కు పెద్ద బలం. గౌహతి విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్, రాబోయే మ్యాచ్‌ల్లో కూడా ఇదే దూకుడును ప్రదర్శించాలని భావిస్తోంది. బిష్ణోయ్ లాంటి ఆటగాళ్లు తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటే భారత్ బౌలింగ్ విభాగం ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరంగా మారుతుందనడంలో సందేహం లేదు.



## దీంట్లో ఐరన్ పెట్టవా బ్రో

గౌహతిలోని బర్సాపరా స్టేడియం సాక్షిగా భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో ఒక వింత ఘటన చోటుచేసుకుంది. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాట్‌తో చేసిన విధ్వంసానికి కివీస్ బౌలర్లు బెంబేలెత్తిపోయారు. అతను కొడుతున్న బాదుడు చూసి, అసలు ఆ బ్యాట్ కర్రతో చేసిందా లేక ఐరన్‌తో చేసిందా అన్న అనుమానం ప్రత్యర్థి ఆటగాళ్లకు కలిగింది. అందుకే మ్యాచ్ ముగిసిన తర్వాత కివీస్ ఆటగాళ్లు స్వయంగా అభిషేక్ బ్యాట్‌ను చెక్ చేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.టీమిండియా యువ సంచలనం అభిషేక్ శర్మ మరోసారి తన విశ్వరూపం చూపించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన మూడో టీ20లో అభిషేక్ చేసిన బ్యాటింగ్ విన్యాసాలు చూస్తుంటే.. స్టేడియంలో ఏదో సునామీ వచ్చిందా అన్నట్లు అనిపించింది. కేవలం 20 బంతుల్లోనే 68 పరుగులు బాదిన అతను, 340 స్ట్రైక్ రేట్‌తో కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. ఇందులో 7 ఫోర్లు, 5 భారీ సిక్సర్లు ఉన్నాయి. కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్, భారత్ తరపున టీ20ల్లో రెండో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఆటగాడిగా నిలిచాడు.అభిషేక్ శర్మ కొట్టిన ప్రతి షాట్ ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండటంతో కివీస్ ఆటగాళ్లు ఆశ్చర్యపోయారు. బంతి బ్యాట్‌కు తగిలితే చాలు నేరుగా బౌండరీ అవతలే పడింది. మ్యాచ్ ముగిసిన తర్వాత న్యూజిలాండ్ ఆటగాళ్లు డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ నేరుగా అభిషేక్ దగ్గరకు వెళ్లి అతని బ్యాట్?ను పరీక్షించారు. ఆ బ్యాట్ బరువు ఎంత ఉందిఅది అంత పవర్?ఫుల్ ఎలా ఉంది అని వారు ఆశ్చర్యంగా చూడటం కెమెరాలకు చిక్కింది. అభిషేక్ తన బ్యాట్‌ను వారికి చూపిస్తూ నవ్వుతూ సరదాగా ముచ్చటించాడు. ఈ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది.అసలు మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా (3 వికెట్లు), రవి బిష్ణోయ్, హార్దిక్ పాండ్యా అద్భుతంగా బౌలింగ్ చేసి కివీస్?ను కట్టడి చేశారు. 155 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు తొలి బంతికే సంజూ శాంసన్ వికెట్ కోల్పోయి షాక్ తగిలినా, అభిషేక్ శర్మ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఆ కష్టాన్ని మర్చిపోయేలా చేశారు.సూర్యకుమార్ యాదవ్ 26 బంతుల్లో 57 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా, భారత్ కేవలం 10 ఓవర్లలోనే 158 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. అంటే ఇంకా సగం ఓవర్లు మిగిలి ఉండగానే టీమిండియా ఘనవిజయం సాధించి 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అభిషేక్ శర్మ చూపించిన ఈ అరాచకానికి కివీస్ బౌలర్లు ఏమీ చేయలేక చేతులెత్తేశారు. ఈ విజయంతో భారత జట్టు తన ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పింది.



## టీమ్ రెడీ..క్రికెట్ కిట్లు రెడీ కానీ బోర్డర్ దాటడానికి పీఎం పర్మిషన్ కావాలట

ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఆదివారం (జనవరి 25) లాహోర్?లో పాక్ జట్టును ప్రకటించిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, జట్టును ఎంపిక చేసినప్పటికీ టోర్నీలో పాల్గొంటామో లేదో ఇప్పుడే చెప్పలేమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తుది నిర్ణయం పాక్ ప్రభుత్వం, ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు.టీ20 ప్రపంచకప్ 2026 కోసం పాకిస్థాన్ తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించినప్పటికీ, టోర్నీలో పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్?లో ఆడలేమని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు తప్పుకోవడంతో, ఐసీసీ ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్?ను చేర్చింది. ఈ విషయంలో బాంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, ఐసీసీ తీరును తప్పుబట్టారు. “ప్రభుత్వం నుంచి మాకు ఆదేశాలు అందాలి. ప్రభుత్వం వెళ్లొద్దు అంటే మేము వెళ్లము. ఐసీసీ తన ద్వంద్వ నీతిని వీడాలి” అని నఖ్వీ ఆటగాళ్లతో జరిగిన సమావేశంలో ఘాటుగా వ్యాఖ్యానించారు.ఇక జట్టు విషయానికి వస్తే.. ఈ మెగా టోర్నీకి సల్మాన్ అలీ ఆఘాను కెప్టెన్?గా నియమించారు. మాజీ కెప్టెన్ బాబార్ ఆజమ్ జట్టులోకి తిరిగి రాగా, స్టార్ పేసర్ హారీస్ రవూఫ్?పై వేటు పడటం అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీలంకలోని స్పిన్ పరిస్థితులకు అనుగుణంగా జట్టును ఎంపిక చేశామని, అందుకే రవూఫ్ స్థానంలో అదనపు స్పిన్నర్లను తీసుకున్నామని సెలెక్టర్ ఆకిబ్ జావేద్ వివరించారు. మరోవైపు స్టార్ పేసర్లు షాహీన్ షా అఫ్రిది, నసీమ్ షా తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.పాకిస్థాన్ తన గ్రూప్ దశ మ్యాచ్?లన్నీ శ్రీలంకలోని కొలంబోలో ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 15న చిరకాల ప్రత్యర్థి భారత్?తో పాక్ తలపడాల్సి ఉంది. అయితే బాంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ మొండిగా వ్యవహరించిందని, ఒకే దేశం (భారత్) ఆధిపత్యం నడుస్తోందని నఖ్వీ ఆరోపించారు. ప్రస్తుతానికి జట్టును ప్రకటించినా, ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాతే పాక్ జట్టు భవిష్యత్తుపై స్పష్టత రానుంది. ఒకవేళ పాక్ తప్పుకుంటే ప్రపంచకప్ క్రేజ్ భారీగా తగ్గే అవకాశం ఉందిపాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ జట్టు: సల్మాన్ అలీ ఆఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, బాబార్ ఆజమ్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహమ్మద్ నఫీ (కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ సల్మాన్ మీర్జా, నసీమ్ షా, సాహిబ్జాదా ఫర్హాన్ (కీపర్), సైమ్ అయూబ్, షాహీన్ షా అఫ్రిది, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్ (కీపర్), ఉస్మాన్ తారిక్.

# సంచలన నిర్ణయం టీసీఎల్ చేతికి సోనీ టీవీలు




వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ప్రపంచంలో ఒక పెద్ద సంచలనంలో సోనీ గ్రూప్ కార్పొరేషన్ తన టీవీ వ్యాపారాన్ని విభజించాలని ప్రణాళికలు ప్రకటించింది. కంపెనీ తన హోమ్ ఎంటర్టైన్‌మెంట్ విభాగంలో 51 శాతం వాటాను చైనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ుజూ ఎలక్ట్రానిక్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు విక్రయిస్తోంది. మిగతా 49 శాతం సోనికి ఉంటుంది. ఈ మైలురాయి ఒప్పందం తర్వాత రెండు కంపెనీలు జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తాయి. ఇది ఏప్రిల్ 2027లో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది.ఈ చర్య జపనీస్ కంపెనీలు తక్కువ లాభదాయక టెలివిజన్ హార్డ్‌వేర్ విభాగంపై ఆధారపడటంలో మార్పును ప్రతిబింబిస్తుంది. సోనీ ఇప్పుడు తన దృష్టిని సాంప్రదాయ ఎలక్ట్రానిక్స్ నుండి ప్లేస్టేషన్ వంటి అధిక-వృద్ధి, మరింత లాభదాయక విభాగాలకు మారుస్తోంది. భవిష్యత్ టీవీలు ‘సోనీ’, ‘బ్రావియా’ బ్రాండింగ్‌ను నిలుపుకుంటాయి. కానీ వాటి ప్రధాన ప్రదర్శన సాంకేతికతను ఇప్పుడు ుజూ అందిస్తుంది.శీతాకాలంలో వేడినీటితో స్నానం చేస్తే ఎముకలు బలహీనపడతాయా?ఈ ఏర్పాటు ప్రపంచ మార్కెట్లో తన బలమైన బ్రాండ్ ఉనికిని కొనసాగించడానికి, టీవీ తయారీకి సంబంధించిన అధిక ఖర్చులు, తక్కువ లాభదాయకత సవాళ్లను తగ్గించడానికి సహాయపడుతుందని సోనీ చెబుతోంది. సోనీ అధ్యక్షుడు, జజూూ కిమియో మాకి ప్రకారం, వినియోగదారులకు మరింత మెరుగైన వీక్షణ అనుభవాన్ని అందించడానికి రెండు కంపెనీల నైపుణ్యాన్ని మిళితం చేయడమే ఈ భాగస్వామ్యం లక్ష్యమన్నారు.ఈ వ్యూహాత్మక ఒప్పందంలో ుజూ ఈ జాయింట్ వెంచర్‌కు నాయకత్వం వహిస్తుంది. 51% మెజారిటీ వాటాను కలిగి ఉంటుంది. స్థిరమైన వృద్ధికి ఈ భాగస్వామ్యాన్ని బలమైన పునాదిగా ుజూ ఛైర్మన్ డు జువాన్ అభివర్ణించారు. ఈ ఒప్పందం సోనీ హార్డ్‌వేర్ ఆధారిత వ్యాపార నమూనా నుండి సాఫ్ట్‌వేర్, సేవల ఆధారిత వ్యాపార నమూనాకు మారడానికి సహాయపడుతుందన్నారు. కొనసాగనున్న బ్రాండ్లుటీసీఎల్, సోనీ కలిసి జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నా.. ఎప్పట్లాగే వాటి బ్రాండ్లు కొనసాగనున్నాయని ప్రకటించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో అమ్ముడవుతున్న సోనీ, టీసీఎల్ టెలివిజన్లు అలాగే అమ్మకానికి ఉంటాయి. టీవీ సెగ్మెంట్ నుంచి సోనీ బయటకు వెళ్లిపోవట్లేదు. కానీ నేరుగా ఇకపై ఈ టీవీల వ్యాపారాన్ని సోనీ నిర్వహించదని చెబుతున్నారు. ఈ బాధ్యత టీసీఎల్ చూసుకుంటుంది. అయితే సోనీ బ్రాండ ముఖ్యంగా బ్రావియా టీవీలు, హోమ్ ఆడియో ఉత్పత్తులకు కస్టమర్ కేర్‌అంతా టీసీఎల్ చూసుకోనున్నట్లు తెలుస్తోంది. టెక్నాలజీ, ఇతరత్రా అంశాల్లో సోనీ మద్దతు టీసీఎల్‌కు ఉంటుందని తెలుస్తోంది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ శుభవార్త




ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బడ్జెట్ కోసం దేశ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సారి బడ్జెట్?లో ఏమేమీ ఉంటాయనే దానిపై ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. ట్యాక్స్ మినహాయింపుల్లో సామాన్య, మధ్యతరగతికి ఉపయోగపడేలా ఏం ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇక పెన్షనర్లకు సంబంధించి ఎలా నిర్ణయాలు ఉంటాయనే ది చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు బడ్జెట్?లో కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనుందని తెలుస్తోంది. అదేంటంటే.. రిటైర్మెంట్ తర్వాత వచ్చే పెన్షన్ కనీస పరిమితిని పెంచనుందని సమాచారం. బడ్జెట్?లో ఈ ప్రకటన ఉండవచ్చని చెబుతున్నారు.పెన్షన్ పెంపుప్రస్తుతం ఈపీఎఫ్ పరిధిలో ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ తర్వాత నెలనెలా రూ.వెయ్యి వరకు కనీస పెన్షన్ పొందే సౌకర్యం ఉంది. గత 11 సంవత్సరాలుగా ఈ పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి మార్పులు లేదు. ద్రవ్యోల్బణం, దేశంలోని ఆర్థిక పరిస్థితులను బట్టి ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఈపీఎఫ్‌వో పెన్షన్ లిమిట్‌ను పెంచాలని ఎప్పటినుంచో ఉద్యోగ సంఘాల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో రూ.వెయ్యి కనీస పెన్షన్ ఎందుకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ఉద్యోగి సంఘాలు ఎప్పటినుంచో దీనిని పెంచాలని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. జనవరి 6వ తేదీన కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రితో భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులు సమావేశమయ్యారు. ఈపీఎఫ్?వో సభ్యులకు రిటైర్మెంట్ తర్వాత వచ్చే కనీస పెన్షన్‌ను పెంచాలని ప్రతిపాదన పెట్టారు. ఇతర ఉద్యోగి సంస్థ కూడా కనీస పెన్షన్‌ను రూ.7 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశాయి.సుప్రీంకోర్టులో కేసుఇప్పటికే ఈపీఎఫ్‌వో సబ్‌స్క్రైబర్లకు కనీస పెన్షన్‌ను 11 ఏళ్లుగా పెంచకపోవడంపై సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. పెన్షన్ పెంపుపై కేంద్రం తన నిర్ణయం తెలిపాలని ఇటీవల సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుపై బడ్జెట్?లో నిర్ణయం తీసుకునే అవకాశముందని చెబుతున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై బడ్జెట్‌లో ప్రకటన ఉండొచ్చని చెబుతున్నారు. ఫెసిలిటేషన్ అసిస్టెంట్ల నియామకం ఈపీఎఫ్‌లో అనేక మార్పులు చేస్తున్న కేంద్రం... త్వరలో ఫెసిలిషన్ అసిస్టెంట్లను నియమించేందుకు సిద్ధమవుతోంది. వీళు నాయమాత్రమే రుసుములు తీసుకుని పెన్షన్‌దారులకు సహాయం అందిస్తారు. సీనియర్ సిటిజన్లు పదే పదే కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా వీళ్లు సహాయం అందిస్తారు. ఇలా బడ్జెట్‌లో ఈపీఎవో ఖాతాదారులకు ప్రయోజనం చేకూర్చే పలు ప్రకటనలు ఉంటాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరి బడ్జెట్‌లో కోట్ల మంది ఈపీఎఫ్ ఖాతాదారులకు ఊరటనిచ్చే ప్రకటనలు ఏవేం ఉంటాయనేది చూడాలి.

# రోజుకు కేవలం రూ.45లతో పొదుపుతో రూ.25 లక్షలు మీ సొంతం!




కష్టపడి సంపాదించిన డబ్బును సరైన చోట పెట్టుబడి పెడితే మంచి రాబడి అందుకోవచ్చు. అంతే కాకుండా మన పెట్టుబడికి ప్రభుత్వ గ్యారెంటీ కూడా ఉంటే ఇంకేం కావాలి. అలాంటి సూపర్ స్కీమ్?గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ా×జ) దేశంలో అత్యంత విశ్వసనీయ సంస్థగా నిలిచింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న అనేక ఎంపికలలో ా×జ జీవన్ ఆనంద్ (ప్లాన్ నం.915) పాలసీ తక్కువ ప్రీమియంతో పొదుపు, రక్షణ ప్రయోజనాన్ని కోరుకునే వారికి బెస్ట్ ఆప్షన్.జీవన్ ఆనంద్ పాలసీ లెక్కలు సామాన్యుల బడ్జెట్?ను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఉదాహరణకు మీరు 35 సంవత్సరాల వయస్సు గలవారైతే రూ.5 లక్షల బీమా మొత్తాన్ని ఎంచుకుంటే, 35 సంవత్సరాల కాలానికి మీ వార్షిక ప్రీమియం సుమారు రూ.16,300 ఉంటుంది. మీరు ఈ మొత్తాన్ని నెలవారీగా లెక్కిస్తే, అది దాదాపు రూ.1,400 అవుతుంది. విషయాలను మరింత సరళీకరించడానికి మీరు రోజుకు రూ.45 నుండి రూ.46 వరకు మాత్రమే ఆదా చేయాలి. ఈ చిన్న మొత్తాన్ని క్రమశిక్షణతో పొదుపు చేయడం వల్ల పరిపక్వత సమయంలో గణనీయమైన మొత్తం లభిస్తుంది. ప్రస్తుత బోనస్ రేట్ల ఆధారంగా, పాలసీ పరిపక్వత సమయంలో మీరు దాదాపు రూ.25 లక్షల మొత్తాన్ని అందుకుంటారు.ఈ పాలసీ అతిపెద్ద లక్షణం ఏమిటంటే దీనిని ఇతర ప్లాన్?ల నుండి ప్రత్యేకంగా ఉంచుతుంది. సాధారణంగా బీమా పాలసీలు వ్యవధి ముగిసిన తర్వాత చెల్లింపు అందిన తర్వాత గడువు ముగిసిపోతాయి. అయితే జీవన్ ఆనంద్ విషయంలో అలా కాదు. రూ.25 లక్షల మెచ్యూరిటీ మొత్తాన్ని చేరుకున్న తర్వాత కూడా మీ బీమా కవర్ గడువు ముగియదు. పాలసీదారు జీవితాంతం రూ.5 లక్షల రిస్క్ కవర్ కొనసాగుతుంది. అంటే మెచ్యూరిటీ మొత్తాన్ని అందుకున్న సంవత్సరాల తర్వాత, పాలసీదారుడు మరణిస్తే వారి కుటుంబానికి లేదా నామినీకి రూ.5 లక్షల ప్రత్యేక మొత్తాన్ని ఇస్తారు. ఈ పాలసీ రాబడి, రక్షణను అందించడమే కాకుండా పన్ను ప్రణాళికలో కూడా మీకు సహాయపడుతుంది. మీరు చెల్లించే ప్రీమియంలు సెక్షన్ 80జ కింద ఆదాయపు పన్ను మినహాయింపు ఉంటుంది.



### సూపర్ హిట్ సినిమా తర్వాత ఊహించినట్టుగా అవకాశాలు రాలేదని నిరాశ చెందానంటున్న తెలుగు నటి

మొదటి సినిమాతోనే తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ భామ, ఆ తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పక్కన నటించే అరుదైన అవకాశం దక్కించుకుంది. కానీ అంతటి స్టార్ హీరో పక్కన నటించినా కూడా ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో ఈ చిన్నది కొంతకాలం నిరాశకు గురైంది. మరి ఆ నిరాశ నుండి ఆమె ఎలా బయటపడింది గ్లామర్ పాత్రల విషయంలో ఆమెకున్న అభిప్రాయం ఏంటి?ఖమ్మం నుండి వచ్చి టాలీవుడ్‌లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ అనన్య నాగళ్ల. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనన్య తన కెరీర్ మరియు వ్యక్తిగత విషయాలను పంచుకుంది. తనది ఖమ్మం జిల్లా అయినప్పటికీ, విజయవాడకు సమీపంలో ఉన్న సత్తుపల్లి ప్రాంతం కావడంతో తన మాటల్లో తెలంగాణ స్లాంగ్ ఎక్కువగా ఉండదని ఆమె వివరించింది. ముంబై నుండి వచ్చే హీరోయిన్లకే టాలీవుడ్?లో ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని చాలామంది భావిస్తుంటారు. దీనిపై అనన్య స్పందిస్తూ.. పరభాషా హీరోయిన్లకు మొదట్లో క్రేజ్ ఉండొచ్చు కానీ, తెలుగమ్మాయిలకు ఇండస్ట్రీలో దీర్ఘకాలిక మనుగడ ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది.తెలుగమ్మాయిల ఆత్మవిశ్వాసం.గత ఐదు, ఆరు ఏళ్లుగా తెలుగు నటీమణులు ఇండస్ట్రీలో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారని అనన్య పేర్కొంది. “మేమందరం ఇప్పుడు ఇండస్ట్రీలో నిలదొక్కుకుంటున్నాం.. రాబోయే ఐదేళ్ల తర్వాత కూడా మేం ఇక్కడే ఉంటాం” అని ఆమె గట్టిగా చెప్పింది. కేవలం హీరోయిన్ పాత్రలే కాకుండా, పాత్ర ప్రాధాన్యత ఉన్న అర్థవంతమైన రోల్స్ చేసే అవకాశాలు తెలుగు అమ్మాయిలకే ఎక్కువగా వస్తాయని ఆమె అభిప్రాయపడింది. నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో మన అమ్మాయిలే రాణిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేసింది.పవన్ కళ్యాణ్ ‘వకీల్ సాబ్’ సినిమాలో నటించడం తన కెరీర్‌లో ఒక మైలురాయి అని అనన్య చెప్పుకొచ్చింది. అయితే అంతటి పెద్ద హీరోతో సినిమా చేసిన తర్వాత మళ్ళీ స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు వస్తాయని ఆశించినట్లు ఆమె తెలిపింది. “పెద్ద హీరోలతో సినిమాలు రాకపోవడంతో మొదట్లో కొంచెం నిరాశ చెందాను. కానీ ఆ తర్వాత వచ్చిన పాత్రలు నాలో ఆత్మవిశ్వాసాన్ని నింపాయి” అని ఆమె పేర్కొంది. ‘తంత్ర’ వంటి డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాల్లో నటించడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని వివరించింది.సాంప్రదాయం నుండి గ్లామర్ వరకు..‘మల్లేశం’, ‘ప్లేబ్యాక్’, ‘వకీల్ సాబ్’ వంటి సినిమాల్లో అనన్య ఎక్కువగా పద్ధతిగా ఉండే పాత్రలే చేసింది. దీనివల్ల ఆమె కేవలం సాంప్రదాయ పాత్రలకే సెట్ అవుతుందని అందరూ అనుకున్నారు. ఈ ముద్రను చెరిపేయడానికి ‘శాకుంతలం’ షూటింగ్ సమయంలో గ్లామరస్ ఫోటోషూట్స్ చేయడం ప్రారంభించింది. నటిగా తనకు క్యారెక్టర్ ఓరియెంటెడ్ పాత్రలతో పాటు పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ చేయడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేసింది.తనలోని గ్లామర్ కోణాన్ని కూడా ప్రేక్షకులకు చూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా అనన్య వెల్లడించింది. అనన్య నాగళ్ల తనలోని ప్రతిభను నమ్ముకుని ఇండస్ట్రీలో ముందుకు సాగుతోంది. తెలుగమ్మాయిగా ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకుంటోంది.

## ప్రతి సంక్రాంతికి వస్తూనే ఉంటాం ధనాధన్ ఇస్తూనే వుంటాం



మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ ‘మన శంకర వర ప్రసాద్ గారు’. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది.ఈ సందర్భంగా మేకర్స్ ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ (రీజనల్ ఫిల్మ్) సెలబ్రేషన్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో సినిమా యూనిట్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ కి షీల్డ్స్ అందించారు. దర్శకులు కె రాఘవేంద్రరావు, వివి వినాయక్, నిర్మాత దిల్ రాజు, సుప్రియ యార్లగడ్డ పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో కీలక పాత్రలో నటించారు వెంకటేష్. చిరంజీవి, వెంకీ సీన్స్ కు థియేటర్స్ లో ఆడియన్స్ పడిపడి నవ్వుకున్నారు. ఇక ఈ సక్సెస్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.సంక్రాంతికి వచ్చి చిరంజీవి గారు ధనాధన్ చేశారు అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. అద్భుతమైన విజయాన్ని ఇచ్చిన తెలుగు ప్రేక్షకులందరికీ థాంక్యూ. మీ అందరి ఆదరణతో ఈ సినిమా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో బిగ్గెస్ట్ హిట్ అయింది. అన్ని ఆల్?టైమ్ రికార్డ్స్‌కి చిరంజీవి గారు అర్హులు. ఇంత అద్భుతమైన సినిమాలో ని భాగమవడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ అనిల్ కి థాంక్యూ. ఆయన టీమ్ అందరికీ కంగ్రాచ్యులేషన్స్. ఈ సినిమాకి పని చేసినమిగతా టెక్నీషియన్స్ అందరికీ కంగ్రాజులేషన్స్. మంచి సూపర్ డూపర్ హిట్ ఇచ్చిన సుస్మిత, సాహుకి కంగ్రాట్స్. ఇలాంటి విజయాలు మరెన్నో రావాలని కోరుకుంటున్నాను. మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. వాళ్ళు ఎప్పుడు కూడా మంచి కమర్షియల్ ఎంటర్ టైనర్స్ ని ప్రోత్సహిస్తారు. ఈసారి కూడా ఎంకరేజ్ చేసినందుకు చాలా థాంక్స్. ఇక్కడికి విచ్చేసిన డిస్ట్రి బ్యూటర్స్, ఎగ్జిక్యూటివ్స్ అందరికీ అభినందనలు. ఎప్పుడు సంక్రాంతికి వస్తూనే ఉంటాం ధనాధన్ ఇస్తూనే వుంటాం అని వెంకీ అన్నారు.



## విశ్వంభర ఏమైంది గురూ.

బింబిసార సినిమాతో దర్శకుడిగా మంచి విజయాన్ని అందుకున్నాడు వశిష్ట.. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసార సినిమా మంచి విజయాన్ని అందుకుంది. చాలా కాలం తర్వాత ఈ ఫాంటసీ మూవీతో కళ్యాణ్ రామ్ మంచి విజయాన్ని అందుకున్నారు. ఇక బింబిసార తర్వాత దర్శకుడు వశిష్ట మెగాస్టార్ చిరంజీవితో సినిమా అనౌన్స్ చేశారు. ఈ సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఈ మూవీ పై మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అయితే ఏమైందో ఏమో కానీ సినిమా ఈ సినిమా షూటింగ్ లెట్ అవుతూ వస్తుంది. ఈ సినిమా షూటింగ్ తో పాటే చిరంజీవి అనిల్ రావిపూడితో సినిమా కూడా చేశారు.విశ్వంభర కంటే ముందే అనిల్ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. విడుదలైంది. భారీ హిట్ కూడా అయ్యింది. అయినా కూడా విశ్వంభర సినిమా అప్డేట్ మాత్రం లేదు. దాంతో ఈ సినిమా పై అభిమానుల్లో రకరకాల అనుమానాలు మొదలయ్యాయి. నిజానికి విశ్వంభర నుంచి విడుదలైన టీజర్ పై విమర్శలు వచ్చాయి, గ్రాఫిక్స్ పై కూడా విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉంటే మొన్నామధ్య వశిష్ట ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. వశిష్ట మాట్లాడుతూ.. బింబిసార చిత్రం విజయం సాధించిన తర్వాత బాలకృష్ణ కోసం ఒక ప్రత్యేకమైన కథను సిద్ధం చేసినట్లు తెలిపాడు. ఈ కథను బాలయ్య గారికి వివరించగా, ఆయనకు అది ఎంతో నచ్చిందనితెలిపాడు.అయితే, కొన్ని అవాంతరాల, ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్ వంటి కారణాల వల్ల, ఈ చిత్రం నిర్మాణం కొద్దికాలం వాయిదా పడే అవకాశం ఉందని బాలకృష్ణ చెప్పారట. ఈ క్రమంలో నే ఒక విభిన్నమైన కథా పాయింట్ చరణ్ ద్వారా మెగాస్టార్ చిరంజీవి గారి వద్దకు చేరిందని తెలిపారు. అయితే బాలకృష్ణ గారికి చెప్పిన కథ గురించి మాట్లాడుతూ.. అది కేవలం ఫాంటసీ చిత్రం కాదని , యాక్షన్ కూడా ఉంటుందని వశిష్ట తెలిపాడు. బాలకృష్ణ ఇమేజ్?కు, ఆయన అభిమానుల అంచనాలకు తగ్గట్టుగా యాక్షన్, ఎమోషన్, వైలెన్స్ అంశాలతో కూడిన ఒక ప్రత్యేకమైన మ్యాజికల్ ఫిల్మ్ అని, అది బాలకృష్ణ సినీ కెరీర్?లో ఒక విభిన్నమైన జోనర్?గా నిలుస్తుందని, ఆయన అభిమానులను ఆకట్టుకుంటుందని వశిష్ట చెప్పుకొచ్చాడు.



## జబర్దస్త్ బ్యూటీ అందాల సెగలు

అందాల ముద్దుగుమ్మ జబర్దస్త్ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా ఈ బ్యూటీ నీలిరంగు ట్రెండీ డ్రెస్?లో తన క్యూట్ లుక్స్?తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా వాటిపై ఓ లుక్ వేయండి.బుల్లితెర ముద్దుగుమ్మ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరు అయినా సరే ఫిదా అవ్వాల్సిందే. ఈ బ్యూటీ జబర్దస్త్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ షో తర్వా ఈ ముద్దుగుమ్మకు ఒక్కసారిగా పాపులారిటీ పెరిగింది.బుల్లితెర ముద్దుగుమ్మ వర్ష గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు అందానికి ఎవ్వరు అయినా సరే ఫిదా అవ్వాల్సిందే. ఈ బ్యూటీ జబర్దస్త్ ద్వారా మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ షో తర్వా ఈ ముద్దుగుమ్మకు ఒక్కసారిగా పాపులారిటీ పెరిగింది.ముఖ్యంగా ఈ చిన్నది ఇమ్మాన్యుయేల్?తో స్కిట్స్ చేస్తూ విపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది. కొన్ని రోజులు వీరు ప్రేమలో ఉన్నట్లు రూమర్స్ కూడా వచ్చాయి. వీటికి తోడు వీరు లవ్ ట్రాక్ సృష్టించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు.ముఖ్యంగా ఈ చిన్నది ఇమ్మాన్యుయేల్?తో స్కిట్స్ చేస్తూ విపరీతమైన పాపులారిటీ సంపాదించుకుంది. కొన్ని రోజులు వీరు ప్రేమలో ఉన్నట్లు రూమర్స్ కూడా వచ్చాయి. వీటికి తోడు వీరు లవ్ ట్రాక్ సృష్టించి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు.జబర్దస్తే కాకుండా శ్రీదేవి డ్రామా కంపెనీ ద్వారా కూడా ఈ బ్యూటీ తన అభిమానులను ఆకట్టుకుంటుంది. తన కామెడీతో ప్రతి ఒక్కరి మనసు దోచేసుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ అమ్మడుకు మంచి ఫ్యాన్ బేస్ ఉందనే చెప్పాలి. జబర్దస్తే కాకుండా శ్రీదేవి డ్రామా కంపెనీ ద్వారా కూడా ఈ బ్యూటీ తన అభిమానులను ఆకట్టుకుంటుంది. తన కామెడీతో ప్రతి ఒక్కరి మనసు దోచేసుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లో ఈ అమ్మడుకు మంచి ఫ్యాన్ బేస్ ఉందనే చెప్పాలి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా బ్లూ కలర్ డ్రెస్?లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు గ్లామర్?కు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్?గా ఉండే ఈ చిన్నది, తాజాగా బ్లూ కలర్ డ్రెస్?లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ అమ్మడు గ్లామర్?కు ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు.బ్లూ కలర్ డ్రెస్ ధరించి, తన అందంతో గత్తర లేపుతోంది. స్టైలిష్ లుక్ లో కనిపిస్తూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఇక ఈ ఫొటోస్ చూసిన వారందరూ, వర్షా అందాల సెగలు తట్టుకోవడం కష్టమే అంటున్నారు.బ్లూ కలర్ డ్రెస్ ధరించి, తన అందంతో గత్తర లేపుతోంది. స్టైలిష్ లుక్ లో కనిపిస్తూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఇక ఈ ఫొటోస్ చూసిన వారందరూ, వర్షా అందాల సెగలు తట్టుకోవడం కష్టమే అంటున్నారు.

## అతనిలా ఎవ్వరూ నటించలేరు ఆయన ఎంతో మందికంటే గొప్పవాడు



సినిమా ఇండస్ట్రీలో నటుడిగా, రచయితగా, దర్శకుడిగా తన ప్రతిభ చాటుకున్నారు తనికెళ్ళ భరణి. ఎన్నో సినిమాల్లో విభిన్నమైన పాత్రల్లో నటించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు.. దర్శకుడిగా మిధునం లాంటి క్లాసిక్ సినిమాను తెరకెక్కించారు. ఇక నటుడిగా ఆయన సినీ ప్రయాణం గురించి ఎంత చెప్పిన తక్కువే.. విలన్ గా ఎం తండ్రి పాత్రల్లో.. అలాగే కామెడీ పాత్రల్లోనూ నటించి విశేషంగా ఆకట్టుకున్నారు. తనికెళ్ళ భరణి. కాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేశారు. కొందరు నటుల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి అందరిని ఆకట్టుకుంటున్నాయి.ఎల్‌బీ శ్రీరామ్‌తో నాటకరంగంలో తమ బంధం గురించి భరణి మాట్లాడుతూ, తామిద్దరం నాటకాలలో ఆగర్భ శత్రువులం అని సరదాగా పేర్కొన్నారు. శ్రీరామ్‌ను తాను ఆస్కార్ వైల్డ్ అని పిలిచేవాడినని, ఎందుకంటే శ్రీరామ్ నెమ్మదిగా పనిచేస్తే, తాను వేగంగా పనిచేసేవాడినని అన్నారు. ఎల్‌బీ శ్రీరామ్ అత్యంత అంకితభావం కలిగిన నటుడని కొనియాడారు. దర్శకుడు వంశీతో తన అనుభవాలను వివరిస్తూ.. వంశీ తత్వాన్ని అర్థం చేసుకొని, అతన్ని అనుసరించడం చాలా కష్టమని భరణి అన్నారు. వంశీకి సంస్కృతంపై గౌరవం ఉందని అన్నారు. ఇక సినిమా రంగంలో అడ్జస్ట్మెంట్ చాలా ముఖ్యమని భరణి అన్నారు. దర్శకుడిగా మారిన తరువాతే, సినిమా కావాలి అన్నప్పుడు పక్కన వాళ్లను తిడుతున్నామా, కొడుతున్నామా అని కూడా తెలియదని, అవి సినిమా పరిశ్రమలో ఎదిగే క్రమంలో చిన్న విషయాలని తనకు అర్థమైందని వివరించారు.కోట శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధం గురించి మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు తన కంటే మాత్రమే కాదు, చాలా మంది నటుల కంటే గొప్ప నటుడని అన్నారు. కొందరు తనను శ్రీనివాసరావుకు పోటీగా చిత్రీకరించడానికి ప్రయత్నించారని, దాని వల్ల శ్రీనివాసరావు బాధపడ్డారని, స్వయంగా తన ఇంటికి వచ్చి ఈ విషయం గురించి మాట్లాడారని తెలిపారు. ఒకానొక సందర్భంలో, శ్రీనివాసరావు చేస్తున్న పాత్రను తనకు ఇవ్వగా, ఆ పాత్రను వేయవద్దని శ్రీనివాసరావు కోరారని, అయితే జీవనాధారం కోసం ఆ పాత్రను తాను తప్పక చేయాల్సి వచ్చిందని భరణి చెప్పారు. ఆ పాత్రను తాను శ్రీనివాసరావు స్థాయిలో చేయలేకపోయానని అన్నారు.



## వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్

అందాల చిన్నది రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ అనే సినిమా ద్వారా తెలుగు వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీతో మంచి హిట్ అందుకోవటమే కాకుండా మంచి పాపులారిటీ కూడా సొంతం చేసుకుంది.ఇక ఈ బ్యూటీకి ఈ మూవీ తర్వాత విపరీతమైన పాపులారిటీ రావడంతో వరసగా టాలీవుడ్ స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, స్టార్ హీరోయిన్?గా సత్తా చాటింది. తెలుగులో చాలా మంది స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది.ఇక ఈ బ్యూటీకి ఈ మూవీ తర్వాత విపరీతమైన పాపులారిటీ రావడంతో వరసగా టాలీవుడ్ స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, స్టార్ హీరోయిగా సత్తా చాటింది. తెలుగులో చాలా మంది స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది.బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెలుగు అభిమానుల మనసు దోచుకొని, తన కంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి ఒక్కరినీ తన గ్లామర్?తో కట్టి పడేసింది. కానీ అనుకోకుండా తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది అనే చెప్పాలి ఈ బ్యూటీ. కెరీర్ మంచి స్టేజ్?లో ఉండగానే బాలీవుడ్ చక్కేసింది ఈ బ్యూటీ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి.బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెలుగు అభిమానుల మనసు దోచుకొని, తన కంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి ఒక్కరినీ తన గ్లామర్?తో కట్టి పడేసింది. కానీ అనుకోకుండా తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది అనే చెప్పాలి ఈ బ్యూటీ. కెరీర్ మంచి స్టేజ్‌లో ఉండగానే బాలీవుడ్ చక్కేసింది ఈ బ్యూటీ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి.అక్కడ కొన్ని రోజుల పాటు వరసగా సినిమాలు చేసి మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ చిన్నది. తర్వాత బాలీవుడ్ నిర్మాతను ప్రేమించి, గోవాలో ఘనంగా వివాహం చేసుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మకు వివాహం తర్వాత ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో, బిజినెస్‌లపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.అక్కడ కొన్ని రోజుల పాటు వరసగా సినిమాలు చేసి మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ చిన్నది. తర్వాత బాలీవుడ్ నిర్మాతను ప్రేమించి, గోవాలో ఘనంగా వివాహం చేసుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మకు వివాహం తర్వాత ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో, బిజినెస్‌లపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ చిన్న దానికి బ్యాడ్ టైం నడుస్తోంది. వరస సినిమాలతో హిట్స్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం చేతిలో అవకాశాలు లేకపోయాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఇవ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి.ప్రస్తుతం ఈ చిన్న దానికి బ్యాడ్ టైం నడుస్తోంది. వరస సినిమాలతో హిట్స్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం చేతిలో అవకాశాలు లేకపోయాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా వైట్ కలర్ డ్రెస్?లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఇవ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794